శ్రీ రామానుజ సుప్రభాత గోష్ఠి
శ్రీ వైష్ణవ భవనము
33, అరుము[illegible] మద్రాసు—600001.
17-7-74 [illegible] సేవ — ఉ. 9 గం
18-7-74 [illegible] జనము ఉ. 9 గం.
మదరాసు—1 110, మదరాసు త్రివువళ్ళూరు పీఠ [illegible] జరుగును.
భక్తులెల్లరు తప్పక విచ్చేయ ప్రార్థన.

మద్రాసు
బుధవారం
17-7-'74

THE ANDHRA PATRIKA
Regd. No. 1118.

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక 105
పుటలు : 4
వెల : 18 పైసలు
(విమానంద్వారా 25 పైసలు)


అందమైన వజ్రములు
ద్వి గుణీకృతమైన
ఆనంద మిచ్చే బహుమతి...
అది మంచిదై వుండాలి
పైగా మీచే యివ్వబడింది
శ్రేష్ఠమైన వజ్రముంతు
వేడు.పొందిన
జె. పాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రటనీ బజారు, మద్రాసు-3.

సైప్రస్ ప్రజల హక్కుల సంరక్షణకు మద్దతు కోసం అగ్రరాజ్యాలకు మకారియోస్ విజ్ఞప్తి

ఒట్టావా జూలై 16 : సైప్రస్ అధ్యక్షుడు ఆర్చిబిషప్ మకారియోస్, అగ్రరాజ్యాలను, మిత్రదేశాల, శాంతికాముక ప్రజలను ఉద్దేశించి నేడొక ప్రకటన విడుదల చేస్తూ, స్వాతంత్ర్యత సార్వభౌమత్వాలను [illegible] ప్రజాస్వామిక హక్కులకోసం వాగ్దానాలతో సైప్రస్ జాతిని మద్దతు అడుగవలసి నదిగా విజ్ఞప్తి చేశారు. 'గ్రీక్ నియంతృత్వ పాలన' సాదాక్రాంతమయ్యేందుకు సైప్రస్ ప్రజల తిరస్కరిస్తున్నారని, గ్రీక్‌భాషలో ప్రసారాల కోసం ఒక రేడియో కేంద్రం నుంచి యీ మధ్యాహ్నం ఆంగ్లంలో చేసిన ప్రసంగంలో అధ్యక్షుడు తెలియజేశారు.

ఇప్పటికీ యింకా మకారియోస్ మద్దతుదారులచేతుల్లో వున్న వార్తా సంస్థ నుంచి ఆయన యీ ప్రకటన చేశారు

సైప్రస్‌లో రెండవ పెద్దపట్టణమైన ఎథెన్స్ గూడా నకారియోస్‌కు అనుకూలంగా వున్న రాయ ఫలాల స్వాధీనంలో వుంది.

ఈ పట్టణం, నికోసియా దక్షిణభాగంలోవుంది. ఏథెన్స్‌లోని సైనికపాలకవర్గం, యీ తిరుగుబాటును కేడిందనీ, సైప్రస్‌లో వున్న 950 మంది ఎథెన్స్ గ్రీక్‌సైనికదళము, జాతీయరక్షకదళం వున్న నలభైమంది గ్రీక్‌అధికారులు లొంగిపోయి ఉపయోగించబడ్డారనీ ఆర్చిబిషప్ మకారియోస్ చెప్పారు.

ఈ విధంగా గ్రీక్ సైన్యాధికారులు, సైప్రస్ రిపబ్లిక్ యొక్క స్వాతంత్ర్యాన్ని పరిరక్షణ మాడికారాని ఉద్యమించారన్నారు.

ఈ పోటులు, సైప్రస్ యొక్క నామమాత్రపు అధ్యక్షుడిగా ఒకరిని నిలిపారనీ, వారి లొంగుదలలో గ్రీక్ పాలకవర్గం కృతకృత్యులు కాలేదని ఆయన తెలిపారు సైప్రస్ ప్రజలు తమకున్న సాధన సంపత్తులో, తిరుగుబాటు ఇవ్వదేసిన వారితో ధైర్యసాహసాలతో పోరాటం సాగిస్తున్నారని ఆర్చిబిషప్ అన్నారు.

మకారియోస్ రాత్రి ఒక రేడియో ప్రసంగంలో ఇటా, అన్నార 'నేను జీవించే వున్నాను నన్ను కిడ్నాప్ చేయటానికి ప్రయత్నించిన వారు రేడియో నికోసియాను స్వాధీనం చేసుకొనటంలోను, అబద్ధాలు ఒకటి తరువాత ఒకటి ప్రసారం చేయటంలోను మాత్రమే కృతకృత్యులైనారు' అని మకారియోస్ తమ ప్రకటనలో తెలియజేశారు.

ఈ పోరాటాలు, గ్రీక్ సైనిక పాలకులకు చెందిన అభివృద్ధి నిరోధక శక్తులు. జాతిని విభజించటమే వారి సంకల్పం. కాని వారు విఫలమైపోయారు 'స్వేచ్ఛ జయించి తీరుతుంది' అన్నారు

నికోసియా రేడియో నిన్న మొదట్లో చేసిన ఒక ప్రకటనలో ఆర్చిబిషప్ మకారియోస్ నురణించినట్లు తెలిపింది.

అయితే టర్కీ, సైప్రస్‌లోని తదితర రహస్య రేడియో కేంద్రాలు మాత్రం 60 ఏళ్ల ప్రాయంగల ఆర్చిబిషప్ సజీవులై వున్నారనీ తిరుగుబాటును ప్రతిఘటిస్తున్నారనీ వెల్లడించాయి.

నూతన అధ్యక్షుడుగా నికోస్ శాంప్సన్

సైప్రస్‌లోని గ్రీక్ ప్రాబల్యంగల జాతీయ రక్షదళం ఆర్చిబిషప్ మకారియోస్‌ను అధ్యక్షపదవినుంచి తొలగించి సైప్రస్‌లోని గ్రీక్ సంతతికి చెందిన ఒక పత్రికా ప్రచురణకర్త నికోస్ శాంప్సన్‌ను నియమించినట్లు, నికోసియా రేడియో ప్రకటించింది. శ్రీ శాంప్సన్, సైప్రస్, గ్రీస్‌లో కలిసి వుండాలనే వాదానికి నుముఖులు.

సైప్రస్ స్వాతంత్ర్యానికి అమెరికా మద్దతు

సైప్రస్ స్వాతంత్ర్యానికి అమెరికా తన మద్దతును పునరుద్ఘాటించింది.

సైప్రస్ స్వాతంత్ర్యాన్ని ప్రాదేశిక సమగ్రతను, రాజ్యాంగ సంబంధమైన ఏర్పాట్లను, బలప్రయోగచేసే తమ నిర్ణయమనీ, యితే విధానాన్ని బలప్రయోగంతో నదిగా అన్ని రాజ్యాలను తాము కోరుతున్నామనీ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు—రాత్రి వాషింగ్టన్‌లో విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు.

ఢిల్లీలో ఆందోళన

సైప్రస్ సంక్షుభితపరిస్థితి ఢిల్లీ అధికార వర్గాలవారు నేడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ఆర్చిబిషప్ మకారియోస్ మే 29 న పెకింగ్ నుంచి తిరుగు ప్రయాణంలో ఢిల్లీలో ఆగినప్పుడు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొని చర్చలు జరిపినప్పుడు.

గ్రీస్‌కు రష్యా హెచ్చరిక

సైప్రస్ అంతరంగిక వ్యవహారాలలో గ్రీక్ ప్రభుత్వం తీవ్రంగా జోక్యం చేసుకుంటున్నందుకు సోవియట్ యూనియన్ నిరసనగా విమర్శించింది. అదే విధంగా జోక్యం చేసుకుంటూ వుండటంవల్ల, సంభవించగల పరిణామాలకు బాధ్యత వహించవలసివుంటుందనిగూడా సోవియట్ యూనియన్, గ్రీస్‌ను హెచ్చరించింది.

సైప్రస్‌లో తిరుగుబాటుకు బాధ్యత గ్రీక్ సైన్యాధికారులేనని సోవియట్ వార్తాసంస్థ టాస్ నేడు మాస్కోనుంచి చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.

సైప్రస్ సమస్యలో బ్రిటన్‌తో జరిగిన సమస్యిలక్ష్య తీసుకొనగోరుతున్నట్లు టర్కీ నేడు ప్రకటించింది

గ్రీస్ గూడా తన సాయుధ బలగాలను సన్నద్ధ స్థితిలో వుంచినట్లు, రాత్రి ఏథెన్స్‌లో విశ్వసనీయంగా తెలియవచ్చింది.



పనికిరాని సామగ్రి వేలంకేసులో రవాణా సంస్థకు చెందిన 7 గురు అధికార్లు సస్పెన్షన్

హైదరాబాదు, జూలై 16: ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థలో పనికిరాని సామగ్రి వేలంలో జరిగిన అక్రమాలకుగాను ఆ సంస్థ అధికారులు ఏడుగురిని తాత్కాలికంగా సస్పెండ్ చేసి తొలగించారు. మరికొందరిని దూర ప్రదేశాలకు బదిలీ చేయడం జరిగింది. రాష్ట్ర రవాణాశాఖమంత్రి శ్రీ జె. చొక్కారావు నేడు ఈ సమాచారం రాష్ట్ర శాసనసభలో తెలియచేశారు.

1971 సెప్టెంబరులో విజయవాడలో ఈ అక్రమ వేలం జరిగింది.

ఇందులో ఏదో కుంభకోణం జరిగిందన్న విశ్వాసం ప్రభుత్వానికి కలగగానే, ఆ కేసు విచారణను నేర విభాగం సి. ఐ. డి. లకు అప్పగించబడింది. వారు దర్యాప్తు జరిపి విజయవాడలో మేజిస్ట్రేటుముందు అభియోగ పత్రం దాఖలు చేశారు. రవాణాసంస్థ అధికారులు, బయటివారి సమక్ష కుదిరిన రహస్య ఒప్పందం ఇందుకు కారణంగా అనుమానించడం జరుగుతోంది అని మంత్రి వివరించారు.

రికార్డులలో పనికిరాని అల్యూమినియం సామగ్రి 7 టన్నులు, స్ప్రింగు ప్లేట్లు 60 టన్నుల వేలం వేసినట్లు కనబడుతోంది. సై అధికారులు అనుమానంమీద పరిశీలన జరుపగా, అదే వేలంలో 18 టన్నుల అల్యూమినియం సామగ్రి, 70 టన్నుల స్ప్రింగు ప్లేట్లు, అమ్మకమైనట్లు తేలింది.

ఈ విషయాన్ని శాసనసభ 341 వ నిబంధనక్రింద రిపబ్లికన్ సభ్యురాలు శ్రీమతి జె. శాంతాబాయి సభలో ప్రస్తావించి ఉన్నారు.

న్యూఢిల్లీ, జూలై 16 : రాష్ట్రపతి ఎన్నికకు పోటీ చేయాలని ప్రతిపక్షాలు "గట్టిగా" ప్రయత్నిస్తున్నాయని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ రాజనారాయణ నిన్న ఇక్కడ అన్నారు.

వీరేశలింగం ఆశయాల సాధనకు రాష్ట్రప్రభుత్వ కృషి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16 : ప్రసుత సంఘ సంస్కర్త, ఆధునిక తెలుగు సాహిత్య వైతాళికుడు శ్రీ కందుకూరి వీరేశలింగం ఏ సంఘ సంస్కరణలకై పాటుపడ్డారో నాటిని రాష్ట్ర ప్రభుత్వము అమలు జరుపుతుందని విన్న ఉదయం రవీంద్ర భారతిలో జరిగిన సభలో ముఖ్యమంత్రి హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

శ్రీ కందుకూరి 125 వ జయంతి సందర్భంగా వర్ణాంతర వివాహాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పెక్కు చర్యలను తీసుకుంటున్నదని కూడా ఆయన చెప్పారు.

వీరేశలింగం స్మారకార్థం భారత తంతి, తపాలాశాఖవారు ముద్రించిన తపాలా బిళ్లను విడుదల చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ఈ విషయాన్ని తెలియజేశారు.

వర్ణాంతర వివాహం చేసుకొనే వధూవరులలో ఏ ఒక్కరయినా షెడ్యూల్డు కులానికి చెందిన వారయితే వేయి రూపాయల నగదు బహుమతిని, వెనుకబడిన తరగతులకు చెందిన వారయితే 500 రూపాయల నగదు బహుమతిని, ప్రభుత్వం యిస్తుంది. వీరికి పుట్టే పిల్లలను తల్లిదండ్రులలో ఎవరి కులం అనుకూలంగా వుంటే ఆ కులానికి చెందిన వారిగా పరిగణించి అకులానికి లభించే రాయితీలను ప్రత్యేక హక్కులను, సౌకర్యాలను ప్రభుత్వం కలుగజేస్తుంది. వర్ణాంతర వివాహం సమాజం రుసుమును మినహాయిస్తుంది. వర్ణాంతర వివాహం చేసుకున్నవారు తమ పేర్లలో శాస్త్రి, నాయుడు, రెడ్డి, చౌదరి మొదలయిన వాటిని తీసివేయదలచుకొన్నట్లయితే వారిపేరు మార్పును గజెట్‌లో ఉచితంగా ప్రచురిస్తారు. ఈ రకమయిన ప్రోత్సాహ చర్యల కోసం ఈ ఏడాది బడ్జెట్‌లో అయిదు లక్షల రూపాయలను కేటాయించారు

తపాలా బిళ్ల విడుదల సభకు అధ్యక్షత వహించిన శాసనసభ సభాపతి శ్రీ పి రంగారెడ్డి తమ ప్రసంగంలో శ్రీ వీరేశలింగం పంతులు గారికి జోహార్లర్పించారు విద్యాశాఖామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు స్వాగతం పలికారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ బి. శ్రీరామమూర్తి సావనీర్‌ను విడుదల చేశారు. వీరేశలింగం 125వ జయంతి ఉత్సవాల నిర్వహణ కోసం రాష్ట్రస్థాయిలో ఏర్పాటయిన సంఘం ఈ సావనీర్‌ను ప్రచురించింది. వర్ణాంతర వివాహాలు చేసుకొన్న దంపతులను ఈ సభలో సత్కరించారు రెండు దశాబ్దాల క్రితమే వర్ణాంతర వివాహం చేసుకున్న బ్రాహ్మణ కులస్థుడయిన సాంఘిక సంక్షేమశాఖామంత్రి శ్రీ బి. శ్రీరామమూర్తిని కూడా ఈ సభలో సత్కరించారు

సాంఘిక సమానత్వము లేనిదే ఆర్థిక న్యాయం లేదని శ్రీ శ్రీరామమూర్తి నొక్కి వక్కాణించారు.

వర్ణాంతర, కులాంతర వివాహాలు చేసుకున్నవారిని, వికలాంగు లైనవారిని నూతన వస్త్రాలతో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్ సభ్యుడు శ్రీ జె. వీరాస్వామి సత్కరించారు.

పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ వి కామేశ్వరరావు వీరేశలింగం స్మారక తపాలా బిళ్లను ముఖ్యమంత్రికి బహూకరించారు

ఈ ఉత్సవాల సంఘం కార్యదర్శి శ్రీ ఎల్. మాలకొండయ్య వందన సమర్పణ చేశారు.

స్వర్గీయ కందుకూరి వీరేశలింగం పంతులు బొమ్మతో తంతి తపాలాశాఖ ప్రచురించిన తపాలా బిళ్ల నమూనా

రాష్ట్రపతి ఎన్నిక కార్యక్రమం

న్యూఢిల్లీ, జూలై 16 : ఆగస్టు 17వ తేదీన జరుగనున్న రాష్ట్రపతి ఎన్నికకు ఎన్నికల కార్యక్రమాన్ని నిర్ణయిస్తూ ఎన్నికల సంఘం నేడొక ప్రకటన చేసింది.

రాష్ట్రపతి ఎన్నికకు అభ్యర్థి పత్రాల స్వీకరణకు ఆఖరి తేదీ జూలై 30. మర్నాడు అభ్యర్థిపత్రాల పరిశీలన జరుగుతుంది. ఉపసంహరించుకోవడానికి ఆఖరి తేదీ ఆగస్టు 2.

అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల గెజెట్లలో ఒకేసారి ఈ నోటిఫికేషన్లను ప్రచురించడానికి ఏర్పాట్లు జరిగాయి.

జైప్రకాశ్ రెండునాళ్లలవైఖరి: శ్రీదీక్షిత్ విమర్శ

జైపూర్, జూలై 16 : బీహారులో శాసనసభ రద్దుకోరి ఆందోళన ప్రారంభించినందుకు శ్రీ జయప్రకాశ్ నారాయణను నిన్న దేశీయాభివృద్ధిమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ తీవ్రంగా విమర్శించారు. శ్రీ నారాయణకు ఏమైందో తనకు తెలియడం లేదని ఆయన అన్నారు.

ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తల శిక్షణా శిబిరం చివరి సమావేశంలో ప్రసంగిస్తూ కాంగ్రెసు పార్టీపట్ల ప్రజలకు విశ్వాసం పోయివుంటే పార్టీకి ఉత్తరప్రదేశ్‌లో మెజారిటీ, ఒరిస్సాలో ఎక్కువ స్థానాలు ఏలా వచ్చాయని శ్రీ దీక్షిత్ ప్రశ్నించారు.

శ్రీ నారాయణ ప్రజాస్వామ్యాన్ని గురించే మాట్లాడుతున్నారు కాని, లౌకిక వ్యవస్థను గురించి మాట్లాడటం లేదనీ, శ్రీ నారాయణకు లౌకిక వ్యవస్థలో నమ్మకం వున్నట్లయితే ఆయన జనసంఘ సహకారాన్ని తీసుకోవడం ఎలా జరుగుతుందనీ దేశీయాభివృద్ధి మంత్రి విమర్శించారు.

ప్రజాస్వామ్యంపట్ల నమ్మకంలేని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కూడా శ్రీ నారాయణతో చేతులు కలిపిందని, కొన్ని పత్రికల్లో శ్రీ నారాయణను ముందు వరుసలోకి తెచ్చి పెట్టారు సరి, కాని తాను ఆ పత్రికల నాయకుడి నైపోయానని ఆయన అనుకుంటే అది భ్రమే అవుతుందని శ్రీ దీక్షిత్ అన్నారు.

శ్రీ నారాయణ రెండు నాలుకలతో మాట్లాడుతున్నారని, ఆయన ఒక వంక ఆందోళన ఆహింసాయుతంగా జరగాలని చెబుతున్నారని, మరో వంక దవర్జన్యకాండలకు కూడా దిగవచ్చునని చెబుతున్నారని మంత్రి చెప్పారు.

పాఠశాలలు, కళాశాలలను ఒక ఏడాది పాటు మూసివేయాలని శ్రీ నారాయణ కోరుతున్నారని, ఆయన విద్యార్థులకు ఎటువంటి శిక్షణ ఇవ్వాలనుకుంటున్నారో తెలియడంలేదని శ్రీ దీక్షిత్ అన్నారు.

జైప్రకాశ్ ప్రసంగం

అవినీతి, పెద్దఎత్తిగిపోతున్న నిరుద్యోగ సమస్య, ఆర్థిక దరలపట్ల ప్రజల అసంతృప్తిని, అగ్రహావేశాలను, దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి శాంతియుత పద్ధతిలో ప్రదర్శించవలసి వున్నదని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నిన్న బొంబాయిలో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఉద్ఘాటించారు.

కాంగ్రెసుపార్టీపై దెబ్బతీసి ఎన్నికలలో తాము ప్రయోజనాన్ని పొందడానికి రాజకీయ పక్షాలు ఆందోళనలో చేరడానికి ప్రయత్నించాయని, బీహారులో ఉద్యమానికి నాయకత్వం వహించడానికి కొన్ని పార్టీలు ప్రయత్నించాయనీ కాని వారి కృషి ఫలించలేదని శ్రీ నారాయణ తెల్పారు.

సిద్ధాంతాలలో కళాశాలలు తెరచిన విషయమై ప్రస్తావించి ద్యార్థులు, పోలీసుల మధ్య ఏర్పడిన సంఘర్షణలు జరిగితే అందుకు బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన చెప్పారు.

సంక్షుభితమైన ఆందోళనలు చోటుచేసుకోకుండా నివారించడానికి ప్రభుత్వం ఏమి చేయగలదో అవి చేయగలదని, ఆ విధంగా ప్రజల సహకారం పొందగలదని ఆయన అన్నారు.

ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తల శిక్షణ శిబిరం చివరి సమావేశంలో ప్రసంగిస్తూ కాంగ్రెసు పార్టీపట్ల ప్రజలకు విశ్వాసం పోయివుంటే పార్టీకి ఉత్తరప్రదేశ్‌లో మెజారిటీ, ఒరిస్సాలో ఎక్కువ స్థానాలు ఏలా వచ్చాయని శ్రీ దీక్షిత్ ప్రశ్నించారు.

శ్రీ నారాయణ ప్రజాస్వామ్యాన్ని గురించే మాట్లాడుతున్నారు కాని, లౌకిక వ్యవస్థను గురించి మాట్లాడటం లేదనీ, శ్రీ నారాయణకు లౌకిక వ్యవస్థలో నమ్మకం వున్నట్లయితే ఆయన జనసంఘ సహకారాన్ని తీసుకోవడం ఎలా జరుగుతుందనీ దేశీయాభివృద్ధి మంత్రి విమర్శించారు.

ప్రజాస్వామ్యంపట్ల నమ్మకంలేని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కూడా శ్రీ నారాయణతో చేతులు కలిపిందని, కొన్ని పత్రికల్లో శ్రీ నారాయణను ముందు వరుసలోకి తెచ్చి పెట్టారు సరి, కాని తాను ఆ పత్రికల నాయకుడి నైపోయానని ఆయన అనుకుంటే అది భ్రమే అవుతుందని శ్రీ దీక్షిత్ అన్నారు.

శ్రీ నారాయణ రెండు నాలుకలతో మాట్లాడుతున్నారని, ఆయన ఒక వంక ఆందోళన ఆహింసాయుతంగా జరగాలని చెబుతున్నారని, మరో వంక దవర్జన్యకాండలకు కూడా దిగవచ్చునని చెబుతున్నారని మంత్రి చెప్పారు.

పాఠశాలలు, కళాశాలలను ఒక ఏడాది పాటు మూసివేయాలని శ్రీ నారాయణ కోరుతున్నారని, ఆయన విద్యార్థులకు ఎటువంటి శిక్షణ ఇవ్వాలనుకుంటున్నారో తెలియడంలేదని శ్రీ దీక్షిత్ అన్నారు.

జైప్రకాశ్ ప్రసంగం

అవినీతి, పెద్దఎత్తిగిపోతున్న నిరుద్యోగ సమస్య, ఆర్థిక దరలపట్ల ప్రజల అసంతృప్తిని, అగ్రహావేశాలను, దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి శాంతియుత పద్ధతిలో ప్రదర్శించవలసి వున్నదని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నిన్న బొంబాయిలో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఉద్ఘాటించారు.

కాంగ్రెసుపార్టీపై దెబ్బతీసి ఎన్నికలలో తాము ప్రయోజనాన్ని పొందడానికి రాజకీయ పక్షాలు ఆందోళనలో చేరడానికి ప్రయత్నించాయని, బీహారులో ఉద్యమానికి నాయకత్వం వహించడానికి కొన్ని పార్టీలు ప్రయత్నించాయనీ కాని వారి కృషి ఫలించలేదని శ్రీ నారాయణ తెల్పారు.

సిద్ధాంతాలలో కళాశాలలు తెరచిన విషయమై ప్రస్తావించి ద్యార్థులు, పోలీసుల మధ్య ఏర్పడిన సంఘర్షణలు జరిగితే అందుకు బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన చెప్పారు.

సంక్షుభితమైన ఆందోళనలు చోటుచేసుకోకుండా నివారించడానికి ప్రభుత్వం ఏమి చేయగలదో అవి చేయగలదని, ఆ విధంగా ప్రజల సహకారం పొందగలదని ఆయన అన్నారు.

భోపాల్‌కు ప్రధాని రాక

భోపాల్, జూలై 16 : ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి ఈ ఉదయం ఇక్కడికి వచ్చారు.

విమానాశ్రయంలో ఆమెకు సుస్వాగతం చెప్పబడింది. అక్కడినుంచి ఆమె కారులో నగర ప్రధాన వీధులగుండా వెడుతూండగా ఒక చోట నల్లజెండా చూపయత్నించిన ఒక యువకుని పోలీసులు అరెస్టు చేశారు. అతడు హిందూమహాసభ వలంటీర్ అని చెప్పబడింది. అతనివెంట వున్న మరికొందరు పోలీసులను చూసి పారిపోయారు.

అమెరికా భారత్ సంబంధాల అభివృద్ధి: కిస్సింజర్ వ్యాఖ్య

వాషింగ్టన్, జూలై 16 : భారత్, అమెరికాల మధ్య అపార్థాలు తొలగి పోయాయని అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ హెన్రీ కిస్సింజర్ నిన్న యిక్కడ పేర్కొన్నారు.

భారతకు అమెరికా సహాయం ప్రపంచ సుస్థిరతకు సహాయమని నిజానికి అందులో అమెరికా దీర్ఘకాల ప్రయోజనం కూడా గర్భితమై వుందని ఆయన అన్నారు.

సెప్టెంబర్ దీపావళి ప్రాంతాల భారత్ సందర్శించనున్న డాక్టర్ కిస్సింజర్ భారత్ ఇటీవల జరిపిన అణుశక్తి పరీక్ష గురించి సూచనగా ప్రస్తావించి ఆ ప్రయోగంపై అనేక వర్గాలలో చెలరేగిన సందేహాలు నిర్మాణాత్మకంగానే పరిష్కరించబడగలవనే ఆకాంక్షభావాన్ని ప్రకటించారు.

భారత్ రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ సెనెట్‌లోని రిపబ్లికన్ పార్టీ నాయకుడు శ్రీ హ్యూ గౌరవార్థం చేసిన విందులో డాక్టర్ కిస్సింజర్ ప్రసంగిస్తూ పై విధంగా పేర్కొన్నారు. భారత్‌లోని అమెరికా రాయబారి శ్రీ మెయినిహాన్ ఇంకా అనేకమంది ప్రముఖులు ఆ విందుకు హాజరయ్యారు.

డాక్టర్ కౌల్ సదస్యులకు స్వాగతం చెబుతూ భారత్—అమెరికాల మధ్యతమ రెండు దేశాలకూ సంబంధించిన విషయాలపై కాక వేరొక దేశం మూలంగా వచ్చిన అపార్థాలు తొలగి పోయాయన్నారు. ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు పెంపొందడానికి డాక్టర్ కిస్సింజర్ నిర్వహించిన కృషికి జోహార్లు అర్పించారు.

అమెరికా విదేశాంగమంత్రి ప్రసంగక్రమంలో భారత్—అమెరికాల మధ్య సత్సంబంధాలు ఇప్పుడు పెంపొందవలసివుందని ఇట్టి అభివృద్ధి అవసరమని అన్నారు.

గతంలో ఈ రెండు దేశాలూ అనేక సంప్రదాయాలలో భాగస్వామ్యం వహించాయని, ఇప్పుడు కొత్త రంగంలో (అణుశక్తి పరీక్ష) భాగస్వామ్యం వహించగలవని అన్నారు.

సెప్టెంబర్‌లో తాను భారత్ సందర్శించాలని కొంటున్నానంటూ రెండు దేశాల మధ్య సంబంధాలు శీఘ్రగతిని అభివృద్ధి చెందుటకు చెయ్యవలసి తన యాత్ర అత్యవసరమైనదిగా భావిస్తున్నట్లు కిస్సింజర్ తెలిపారు.

ఈ రెండు గొప్ప ప్రజాస్వామిక దేశాల మధ్య సంబంధాలు సహాయ సూత్రంపై ఆధారపడి వుండరాదంటూ "మేము సహాయం అందజేస్తున్నాము అంటే మేమేదో ఉపకారం చేస్తున్నట్లు భావించరాదు. ప్రపంచ సుస్థిరతకు మేము ఆవిధంగా లోడ్చుడుతున్నామన్న మాట. ఆ మాటకువస్తే అందులో మా దీర్ఘకాలిక ప్రయోజనం కూడా వుంది" అని అన్నారు. భారత్—అమెరికా సంబంధాలు తాత్కాలిక వస్తు ఏర్పాటు కంటెగొప్పదన్నారు.

డాక్టర్ కౌల్ తన ప్రసంగంలో పేద ప్రజలు నివసిస్తున్న భారత్ పేద దేశం మటుకు కాదని, అనేక సంవత్సరాల కల మహా రాజ్యమని అణుశక్తి పరిశోధన ఆ సంపదలను సద్వినియోగ పరచడానికే ఉద్దేశించ బడిందని చెప్పారు.

బంగారుచిలక, వెంకటాపురం భూస్వాముల దారుణహత్య

కొత్తగూడెం, జూలై 16: గత శుక్రవారం నాడు ఎడ్లబండిలో కొత్తగూడెం వస్తున్న శ్రీ బి. నారాయణరావును కొందరు హత్య చేశారు. ఆయన భూస్వామి. ఇక్కడకు దాదాపు 20 మైళ్ళదూరంలో వున్న బంగారు చిలక గ్రామం సర్పంచ్.

ఆయనతోపాటు వస్తున్న మరొక వ్యక్తిపై కూడా దాడి జరిగింది. అతడు తీవ్రంగా గాయపడ్డాడు. ఖమ్మం ఆస్పత్రిలో చేరబడ్డారు. బండిలోలుతున్న కొందజాతివారెవరు దుండగులు తరవగా అతడు పారిపోయాడు ఆతనిజాడ తెలియలేదు.

భూస్వామి హత్య

బూర్గంపాడు ప్రాంతంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన భూస్వామి శ్రీ రామిరెడ్డి గత శనివారంరాత్రి కాల్పులకు గురై మరణించారు.

ఇద్దరు వ్యక్తులు అయన యింటివద్ద బైటకు రమ్మని పిలవగా, వారిలో ఒకరు చాలా దగ్గరిలోవుండి అయనపై కాల్పులు జరుపగా అయన మరణించారని, ఆయన్ను ఆయిద్దరు పరిసర అడవులలోకి పరారీఅయ్యారని తెలుస్తున్నది.

తాడేపల్లిలో వ్యాగనులు లూటీ చేసేవారిపై కాల్పులు ఒకని మృతి

హైదరాబాద్, జూలై 16: గుంటూరుజిల్లా తాడేపల్లిలో నిన్న ఉదయం వ్యాగనులు లూటీ చేస్తున్న వారిపై రైల్వే రక్షక్ కాల్పులు జరపగా ఒకడు మరణించినట్లు యిక్కడకు వార్త అందింది.

తెల్లవారుజామున మూడు గంటలకు రాడేపల్లి రైల్వేయార్డ్‌లోని గూడ్స్‌వ్యాగనులు 20 మంది తెరవగా, 4000 రూపాయల ఖరీదు చేసే కొబ్బరినూనె డబ్బాలు వాటి ఖైదీలకు చెప్పారని, ముగ్గురు రైల్వే రక్షకులు రాగా వారిపై దాడి చేశారని ఒకరు రైల్వే రక్షకుడు కూడా వారిని పిలిచారని తెలిసింది. అంటే ఒక రక్షకుడు కాల్పులు జరుగగా మానుపాటి మూల్యారావులనే అతడు చనిపోయాడు. తక్కినవారు ఆ కొబ్బరినూనెటిన్నులు రైళ్లకు ఎక్కడే వదిలి పరారీ అయ్యారు

ఒరిస్సా శాసనసభ సమావేశానికి గుడగూబ తెచ్చిన తంటా

భువనేశ్వర్, జూలై 16 : ఒరిస్సా శాసనసభ భువనేశ్వరంలోని కిస్సుకో లయభాగం విడి.. ఎండ వడిసిందుకు ఇన్నాళ్ళ శాసనసభ ఏ కార్యక్రమం జరుగకుండానే వాయిదా పడేది.

కిస్సు లోయభాగంలో ఉన్న రెండు గుడ్డ గూబలను ఎవరో తరిమివేయ ప్రయత్నించిన కారణంగా ఆ కొబ్బరిలో పడుకుని, ఇంకా ఆ సమస్యలను ఎదుర్కోవడాన్నుంచి [illegible] నాయకులు [illegible] సమస్యలపై నేడు సభ్యులు [illegible] "ప్రశ్నలు" లో [illegible] లేదని శాసనసభ మార్షల్ తమకు తెలియచేశారని తమగదిలో కలుసుకున్న సభ్యులకు తెలియజేశారు. ఆ [illegible] సమాచారం తెలియ చేశారు.

ఆంధ్రప్రదేశ్ భువనేశ్వర్ వస్తు సమాధానాన్ని [illegible] ఆ [illegible] ఎదుర్కొంటున్నారు. [illegible] ఆ [illegible] "ప్రశ్నలు" లో [illegible] లేదని శాసనసభ మార్షల్ తమకు తెలియచేశారని తమగదిలో కలుసుకున్న సభ్యులకు తెలియజేశారు. ఆ [illegible] సమాచారం తెలియ చేశారు.

ఆంధ్రప్రదేశ్ భువనేశ్వర్ వస్తు సమాధానాన్ని [illegible] ఆ [illegible] ఎదుర్కొంటున్నారు. [illegible] ఆ [illegible] సమాచారం తెలియ చేశారు. 17 వరకు పొడిగించారు.

జైలు పరిశ్రమల కార్పొరేషన్ ఏర్పాటు: ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 16 : జైలు పరిశ్రమల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు ముఖ్యమంత్రి శ్రీజలగం వెంగళరావు నిన్న శాసన సభలో వెల్లడించారు.

రు 1, 78, 66, 000 ఖర్చుతోకూడిన కారాగారశాఖ పద్దులపై సభలో ప్రతిపాదిస్తూ, రాష్ట్రంలోని మొత్తం కర్మాగారాలను సంపూర్ణంగా వినియోగించుకొని, ఎంతో జైళ్ళ పరిపాలన అభివృద్ధి, అభివృద్ధికోసం ఈ సంస్థ ఏర్పాటు తలపెట్టడం జరిగిందన్నారు.

నిజయవాడ, గుంటూరు, కడప, చిత్తూరులలో ఉన్నట్టి జిల్లా జైళ్ళ పరిపాలన పూర్తి కాలం ఎరిచేసే విధంగా రెండింటి, ఉద్ధరణలో జిల్లా జైళ్ళుగా మార్చి ఎక్కడం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని కూడా ముఖ్యమంత్రి తెలిపారు.

వైదికుడు [illegible] కల్పించే విషయం ప్రభుత్వం [illegible] సెంట్రల్ జైళ్ళలో ఉన్న నిర్వాహకం [illegible] ఆసక్తిగల వారి [illegible] ఏర్పాటు చేయడానికి [illegible] జైలు పాఠశాలలు మాధ్యమిక, [illegible] పాఠశాలల స్థాయికి పెంచడానికి ప్రభుత్వం ఇటీవలనే

గంటల పంచాంగం

శ్రీ ఆనంద సం. ఆషాడ బహుళ త్రయోదశి 1974 జులై 17 బుధవారం బహుళ త్రయోదశి రా. 12—46, పుష్యమి రా. 11.43, వర్జ్యం ఉ. 6.57ల 8—25 కు.

1974 జులై 18 గురువారం బహుళ చతుర్దశి రా. 9—19, ఆర్ద్ర రా 9—07, వర్జ్యం ఉ. 7—13 ల 8—39 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒరులే యవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకుగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ ఆనంద సం. ఆషాడ బహుళ త్రయోదశి
బుధవారం

పైప్రస్‌లో పరిణామాలు

పైప్రస్ అధ్యక్షుడుగా వుంటూ వచ్చిన శ్రీ మకారియోస్ మరణ వార్తలు కొంచెం అయోమయంగానే వున్నాయి. ఆయన హత్యగావింపబడినట్లు కొందరు ప్రకటిస్తున్నారు. మరి కొందరు ఆయన ఇంకా బ్రతికేవున్నట్లు చెబుతున్నారు. పైప్రస్ చరిత్రలో ఎంతో ప్రసిద్ధుడవదగిన శ్రీ మకారియోస్ హత్య చెయ్యబడినట్లయితే ఈ ద్వీపం రాజకీయాలు బాగా కల్లోలమై పోతాయనటానికి సందేహం లేదు. హింసామార్గాన్ని అవలంబించే వారు పాలకులవుతూ వుండటం చరిత్రలో కనిపించేదే. శ్రీ మకారియోస్ రాజకీయ వాది మాత్రమే కాదు, మతనాయకుడు కూడా. ఆయన దేశంలో సుమారు ఎనభై శాతం క్రైస్తవులు, గ్రీస్ జాతివారు. టర్కీజాతికి చెందిన వారు ఇరవై శాతం దాకా వుండవచ్చు. అయితే శాసనసభలో వారికి ముప్పై శాతం ప్రాతినిధ్యం వుంది. ఉపాధ్యక్షుడు విస్మూ వారి ప్రతినిధి అయి వుండాలి. పైప్రస్ గ్రీస్‌తో కలవాలనేవారు గెరిలా వుపాయాలు కూడా వాడుతూ వుంటారు. శ్రీ మకారియోస్ అధికారంలోకి వచ్చిన తరువాత అంతకు ముందు అయన ప్రదర్శించిన తీవ్రవాదం కొంత వదులుకున్నారనే అనాలి. స్వాతంత్ర్యంకోసం పోరాడిన వీరందరూ రాజకీయ నాయకులు ఇటువంటి ధోరణులనే ప్రదర్శిస్తూ వుంటారు. శ్రీ మకారియోస్ గ్రీస్‌తో తమదేశం కలిపివేయటానికి అడ్డుపడుతున్నట్లు తీవ్రవాదులు భావించి, ఆయనని పదవీచ్యుతుణ్ణి చేసినట్లు తెలుస్తోంది. కొన్ని సంవత్సరాల క్రింద పైప్రస్ విషయమై టర్కీ, గ్రీస్‌ల మధ్య యుద్ధం జరిగినంత పనైంది. కొత్త అధ్యక్షుడు శ్రీ కాంప్సస్ గ్రీస్‌లో తమదేశం విలీనం కావాలని కోరుతున్నారట. ఇటువంటి వైఖరి ఆ ప్రాంతంలో శాంతి స్థాపనకి తోడ్పడదని విస్పష్టంగా చెప్పవచ్చు. సముద్రగర్భంలో పైపులు అన్వేషణ విషయమై గ్రీస్, టర్కీల మధ్య కొత్త పేచీలు చెలరేగుతున్నాయి. పైప్రస్‌లో జరుగుతున్నదంతా ఇవి తగ్గటానికి తోడ్పడదు. రాజకీయాలలో హత్య జీవనటికీ సమర్థనీయం కాజాలదు.

ఎస్సో కార్యకలాపాలు కొత్త పెట్రోలియం సంస్థ స్వాధీనం

న్యూఢిల్లీ, జులై 16. భారతదేశంలో అతిపెద్ద సూనె కంపెనీలు రెండింటిలో పెద్దదైన ఎస్సో నిన్నటినుండి తన వ్యాపార కార్యకలాపాలు నిలిపి వేసింది. ప్రభుత్వ రంగంలోని మూడవ సూనె కంపెనీ హిందూస్థాన్ పెట్రోలియం సంస్థ వాటిని చేపట్టింది.

దేశంలో 61 శాతం సూనె వ్యాపారం ఇంతవరకూ ప్రభుత్వ రంగం ద్వారా కొనసాగుతోంది. ఎప్పుడు హిందూస్థాన్ పెట్రోలియం సంస్థ ఏర్పాటుతో ఇది 73 శాతానికి పెరిగింది. మిగతా 27 శాతం సూనె వ్యాపారాన్ని కూడా ప్రభుత్వ రంగం ఆజమాయిషీ క్రిందికి తీసుకురావడం జరుగుతుందని కేంద్ర పెట్రోలియం సాయనాల శాఖమంత్రి శ్రీ డి. కె. బారువా నిన్న మాటాడారు. దేశంలో సూనె వ్యాపారం కొనసాగిస్తున్న మిగతా విదేశీ సూనె కంపెనీలు బర్మాషెల్, కాల్టెక్స్ కూడా ఎస్సో మార్గాన్ని అనుసరించాలని ఉండుదని ఆయన అన్నారు.

హిందూస్థాన్ పెట్రోలియం సంస్థకి బొంబాయిలో గల్దనంగా ప్రారంభోత్సవం చేస్తూ, ఈ కంపెనీలో జరుగుతున్న సంప్రతింపులు 'తుదలో' పూర్తి అగవలసి వుందని మంత్రి తెలియచేశారు.

ఈ కొత్త సంస్థ ఏర్పాటు కావడంతో విదేశీ సూనె కంపెనీలు ప్రభుత్వ ఆదేశాలకి తెచ్చేందుకు మొదటి చర్య తీసుకోడం జరిగిందని ఢిల్లీలో ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పెట్రోలియం, రసాయనాల శాఖ సహాయమంత్రి శ్రీ శివ దాజాలాల్ అన్నారు. ఇది పరిస్థితిలో తీసుకున్న చర్య కాదనీ, మొక్క ప్రజాస్వామిక దేశాలు జాతీయ సూనె కంపెనీలను ఏర్పాటు చేసుకున్నాయనీ వివరించారు.

ఎస్సో వ్యాపారాన్ని ప్రభుత్వం తీసుకోవడంలో ప్రభుత్వ రంగం క్రిందికి మరో 3.5 మిలియన్ టన్నుల సూనె శుద్ధి కర్మాగారం వచ్చింది. 164 వేల టన్నుల కండెన్స తైలాల శుద్ధి కర్మాగారం మరో కటి, చక్కెర పాకర్మాలలో కూడా ఇదే మార్గంలో సంస్థ కూడా అందుకు మార్గంగా ప్రభుత్వ రంగానికి నమకూడింది అని శ్రీ ఖాన్ అన్నారు.

ఎస్సో స్వాధీనం చేసుకోవడంద్వారా ప్రభుత్వ ఆజమాయిషి క్రిందికి 1900 పెట్రోలు బంకులు, 5వేల డిపోలు తీసుకురాబడినాయి.

జాతీయ ప్రాధాన్యతగల ఈ కొత్త సంస్థలో పనిచేసే వారందరూ దేశానికి సమాజానికి తమ బాధ్యతలను గుర్తించి పూర్తి నిమగ్నతతో కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

స్వయం సమృద్ధి, స్వావలంబన కై దేశంలో జరుగుతున్న కృషిలో ఎస్సో కార్యకలాపాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకోడం ప్రధాన ఘట్టం కాగలదని కలకత్తాలో కొత్తగా ఏర్పాటైన హిందూస్థాన్ పెట్రోలియం సంస్థ ప్రారంభ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ అర్థికమంత్రి శ్రీ శంకర్ ఘోష్ అన్నారు.

అన్నివర్గాల ఆదాయాలనూ నిబంధించాలి: ఝా సూచన

న్యూఢిల్లీ, జులై 16: ద్రవ్యోల్బణ నివారణం విషయంలో ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఆర్డినెన్సులు నిరర్థకమైనవి. వీటిలో లోపాలున్నాయి. అలాగే ఆర్థిక వ్యవస్థ అంతటినీ సంబంధించిన ఆర్డినెన్సులు జారీ చేయకపోవడం అంతగా ప్రయోజనం వుండదని రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ శ్రీ ఎల్. కె. ఝా ఒక రేడియో ఇంటర్వ్యూలో అభిప్రాయపడ్డారు.

ఇప్పుడు ఉపాధి సమస్యల విషయంలోనూ, భూమి సమస్య విషయంలోనూ కూడా రకరకాలుగా ఆర్డినెన్సులను, వాటిలోని లోపాలను ప్రభుత్వం ప్రకటించింది. ఆ పద్ధతి తీసుకోకుండా పాత ఆర్డినెన్సులు నిష్ప్రయోజకమైనవి అని ప్రజలకు రజబులో నమ్మకం తగ్గటం, డబ్బు విలువను అధికారికంగా తగ్గించే అవకాశం వుందని మాటిమాటికీ అంటుండటం ప్రజలలో అడుగులు వస్తువులగా మారుతున్నాయి. పోలీసు వ్యవస్థలోనుండి కొంతభాగాన్ని స్వతంత్రపరచి పని ఆర్థిక శాఖలోకి తెచ్చి సూచించటం సాధారణ విషయమే అయినా ఇప్పుడు ఆర్థిక శాఖ కిరణించండి' అని ఆయన అన్నారు.

ద్రవ్యోల్బణ నిరోధానికి పదిఅంశాల కార్యక్రమం: కాంగ్రెస్‌కార్యవర్గంచే ఖరారు

న్యూఢిల్లీ, జులై 16: ద్రవ్యోల్బణ ధోరణులను తీవ్రంగా ప్రతిఘటించి ఆర్థిక పరిస్థితిమెరుగు పరచటానికి కాంగ్రెస్‌కార్యవర్గం ఒక పది అంశాల కార్యక్రమాన్ని సిద్ధం చేసింది.

ఈ వారాంతాన జరుగబోయే ఏ. ఐ. సి. సి. సమావేశంలో ప్రతిపాదించే నిమిత్తం కార్యనిర్వహకవర్గం నిన్న ఖరారు చేసిన ఆర్థిక తీర్మానంలో ఈ కార్యక్రమం చేర్చబడింది.

ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వాన్ని పునరుద్ధరించే నిమిత్తం బహుముఖ ప్రయత్నాల అవసరం అని ఈ తీర్మానం ఏలుపు యిచ్చింది. ప్రధాని శ్రీమతిగాంధీ యిటీవల బెంగుళూరులో చేసిన ప్రసంగాలలోని విధానానికి సంబంధించిన అంశాలు ఈ తీర్మానంలో పేర్కొనబడ్డాయి.

పట్టణ ప్రాంతాల అన్నార్థులైన గరిష్ఠ పరిమితి విధించాల్సిన అవసరాన్ని, గృహనిర్మాణాన్ని వెలికి లాగటానికీ, ప్రజల సహకారంతో దొంగనిల్వలను పట్టుకోవటానికి దేశవ్యాప్తంగా చర్యలు తీసుకోవలసిన అగత్యాన్ని ఈ తీర్మానం ఉద్ఘాటించింది.

విధానాల విషయంలో ప్రధాని చేసిన సూచనలను ఈ తీర్మానం గట్టిగా సమర్థించింది. అభివృద్ధి పథకాలను అనుభవిస్తున్న వర్గాల నుండి, ముఖ్యంగా స్వయంపోషకరంగానికి సంబంధించిన వారి నుండి అదనపు ఆదాయం రాబట్టాలని, స్వయం ఉపాధి కల్పించుకున్న వారినీ, వర్తకులనూ సన్నుల పరిధి క్రిందికి తీసుకురావాలనీ, అన్ని రకాల ఆదాయాలనూ క్రమబద్ధం చేయాలనీ ప్రధాని చేసిన సూచనలను ఈ తీర్మానం బలపరచింది.

1974—75 బడ్జెట్‌లోనుండి బడ్జెట్‌లో సూచించిన రు. 125 కోట్లకు దాటకుండా చూడాలనీ, ప్రభుత్వ వ్యాపార రంగాలు ఆర్థిక క్రమశిక్షణను తు. చ. తప్పకుండా పాటించాలనీ అంతేకాక అన్ని బ్యాంకుల లోపి పెద కాతాల విషయంలోను అచ్చితమైన తనిఖీవుండాలనీ వ్యాపారరంగానికి బ్యాంకులు యిచ్చే సరళత విషయంలో కూడా గట్టి తనిఖీవుండాలనీ ఈ తీర్మానం కోరింది.

వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తిని పెంచటానికీ, అత్యవసర వస్తువుల, క్రీంకమైన సరుకుల కొరత తొలగించటానికీ ఉత్పత్తిని ప్రాధాన్యం యివ్వాలని ఈ తీర్మానం పిలుపు యిచ్చింది. ప్రధాన పరిశ్రమలకు ప్రాధాన్యం యివ్వాలని ఈ తీర్మానం అర్థించింది. ద్రవ్యోల్బణ నిరోధాన్ని దృష్టిలో వుంచుకొని అహార ధాన్యాల వాణిజ్య పంటల ధరల విధానాలు నిర్మాణం కావాలనీ, సంపీడన వ్యవస్థ సవ్యంగా పని చేసేటట్లు తీర్చిదిద్దబడాలనీ ఈ తీర్మానం పిలుపు యిచ్చింది.

డిమెంట్సు, అదనపు డి. ఎ.ల పంపిణీని నిర్బంధాల విధిస్తూ ఇటీవల జారీ చేయబడిన ఆర్డినెన్సులను ఈ తీర్మానం సమర్థించింది.

డి. ఎ. కు సంబంధించిన ఆర్డినెన్సు కార్మిక సర్వులకు వ్యతిరేకమంటూ నేడుబయలుదేరుతున్న విమర్శలను ఈ తీర్మానం తిరస్కరించింది.

పట్టణ ప్రాంతం అన్నార్థులైన గరిష్ఠ పరిమితి విధించే శాసనాలు చేయటమేకాక పట్టణ ప్రాంతాలలోని ఖాళీ భూములు విషయంలోనూ, పట్టణప్రాంతాల క్రిందికివస్తున్న ఖాళీభూముల విషయంలోనూ అనుసరించదగు విధానాన్ని రూపొందించాల్సిన అవసరం వుందనీ, పట్టాదారులకి ఈ రకం భూములు అలవాలం కావడమే యిందుకు కారణమనీ ఈ తీర్మానం పేర్కొన్నది.

విశాల భవనాలు, అద్దెకురాని పెద్దపెద్ద భవంతుల నిర్మాణంపై ఆంక్షవిధించాలని ఈ తీర్మానం కోరింది. ఈ భవనాలకు సిమెంటు, ఆంతగా దొరకని అనేక యితర సామగ్రులు ఎంత గానో కావలసివుందని ఈ తీర్మానం పేర్కొన్నది.

'పట్టణ గ్రామీణ ప్రాంతాలలోని సంపన్న వర్గాలవారి వుపభోగాన్ని అరికట్టాలి. గుప్తధనం ప్రమాదాన్ని గట్టిగా ఎదుర్కొనవలసి వస్తుంది. ఆర్థిక స్థిరత్వం చిక్కుతుంది. అహార ధాన్యాల, తదితర అత్యవసర వస్తువుల దొంగనిల్వలను బయటికి లాగటంలో పౌరి కార్యకర్తలు ప్రభుత్వ ఏజెన్సీలకు తోడ్పడాలి. ప్రభుత్వ సంపీడనవ్యవస్థ సమర్థంగా పనిచేసేటట్లు చూచే నిమిత్తం పార్టీ కార్యకర్తలు పనియోగదుళ్లను కూడ గట్టుకొని రావాలి. సంపీడన వ్యవస్థకు సంబంధించి, సరళతలు కల్పితంగా జరగవలసిన పట్టణాలలోనూ, పారిశ్రామిక ప్రాంతాలలోనూ, నివసిస్తున్న వారి జాబితాలు తయారుచేసి వారికి కార్డులు యివ్వాలి. ఈ కార్డు పద్ధతి ద్వారా సరళతలను క్రమబద్ధం చేయాలి. ఈ ప్రాంతాల అవసరాలు నిరాటంకంగా సాగేందుకు తగు నిల్వలను సమీకరించాలి. విగిలిన ప్రాంతాలలో సరస ధరల దుకాణాల పద్ధతి పునరుద్ధరణ యివ్వాలి. ప్రమాదాన్ని గట్టిగా ఎదుర్కొనటానికి మన ఆర్థిక వ్యవస్థకు తిరిగి స్థిరత్వం చిక్కుతుంది. అహార ధాన్యాల, తదితర అత్యవసర వస్తువుల దొంగనిల్వలను బయటికి లాగటంలో పౌరి కార్యకర్తలు ప్రభుత్వ ఏజెన్సీలకు తోడ్పడాలి. ప్రభుత్వ సంపీడనవ్యవస్థ సమర్థంగా పనిచేసేటట్లు చూచే నిమిత్తం పార్టీ కార్యకర్తలు పనియోగదుళ్లను కూడ గట్టుకొని రావాలి. సంపీడన వ్యవస్థకు సంబంధించి, సరళతలు కల్పితంగా జరగవలసిన పట్టణాలలోనూ, పారిశ్రామిక ప్రాంతాలలోనూ, నివసిస్తున్న వారి జాబితాలు తయారుచేసి వారికి కార్డులు యివ్వాలి. ఈ కార్డు పద్ధతి ద్వారా సరళతలను క్రమబద్ధం చేయాలి. ఈ ప్రాంతాల అవసరాలు నిరాటంకంగా సాగేందుకు తగు నిల్వలను సమీకరించాలి. విగిలిన ప్రాంతాలలో సరస ధరల దుకాణాల పద్ధతి పునరుద్ధరణ యివ్వాలి. ప్రమాదాన్ని గట్టిగా ఎదుర్కొనటానికి మన ఆర్థిక వ్యవస్థకు తిరిగి స్థిరత్వం చిక్కుతుంది. అహార ధాన్యాల, తదితర అత్యవసర వస్తువుల దొంగనిల్వలను బయటికి లాగటంలో పౌరి కార్యకర్తలు ప్రభుత్వ ఏజెన్సీలకు తోడ్పడాలి. ప్రభుత్వ సంపీడనవ్యవస్థ సమర్థంగా పనిచేసేటట్లు చూచే నిమిత్తం పార్టీ కార్యకర్తలు పనియోగదుళ్లను కూడ గట్టుకొని రావాలి. సంపీడన వ్యవస్థకు సంబంధించి, సరళతలు కల్పితంగా జరగవలసిన పట్టణాలలోనూ, పారిశ్రామిక ప్రాంతాలలోనూ, నివసిస్తున్న వారి జాబితాలు తయారుచేసి వారికి కార్డులు యివ్వాలి. ఈ కార్డు పద్ధతి ద్వారా సరళతలను క్రమబద్ధం చేయాలి. ఈ ప్రాంతాల అవసరాలు నిరాటంకంగా సాగేందుకు తగు నిల్వలను సమీకరించాలి. విగిలిన ప్రాంతాలలో సరస ధరల దుకాణాల పద్ధతి

కొనసాగాలి. ఆ దుకాణాలద్వారా కనీసం కార్యుల పద్ధతిపై బలిహస వర్గాలకు అయ్యపాటులో వున్న సరకులను సంపిణీచేయాలి' అని ఈ తీర్మానం కోరింది.

'ప్రతి విషయంలో సబ్సిడీ వ్యవస్థలన్నిటి నుండి పెట్టటానికి చర్యలు తీసుకోవాలి. ప్రజాసామాన్యం వినియోగించే సాధారణ వస్తువులకు సబ్సిడీ లేదు. నిర్బంధంచే నిమిత్తం మరికొంత వస్త్రాలపై పెన్సు విధించే పద్ధతి ప్రవేశపెట్టాలి. ఈ పెన్సులూ, సాధారణ వస్త్రాలు సంపీణికి సంబంధించిన బాలబద్ధమైన కార్యక్రమాన్ని ప్రభుత్వం ఒక నెలరోజుల లోపున ప్రకటించాలి.

'అహేతుకోత్పత్తిని అరికట్టి చేయటానికి ఎంతైనా ప్రాధాన్యత వుంది. ఈ విషయంలో కేంద్రంలో ఎలానే రాష్ట్రస్థాయిలో కూడ వుమ్మడి స్థాయి సంప్రదింపులు నెలకొల్పబడాలి.

నిన్నే సంవత్సరం రాబోయేటంటలను అధికం కూడ కార్యవర్గం తీర్మానించింది.

రాష్ట్రపార్టీ పార్లమెంటరీ బోర్డుకు జనసంఘ్ కార్యవర్గం యీ క్రిందివారిని ఎన్నుకున్నది. డా. పి. వి. ఎస్. రాజు, శ్రీ బంగారు లక్ష్మణ్, శ్రీ వి. ప్రకాశులు, శ్రీ బి. యల్లనారాయణ, శ్రీ ఎన్. ఎస్. ఎస్. రెడ్డి, శ్రీ పి. బుగ్గన్న, శ్రీ డి. సూర్యనారాయణ రెడ్డి.

మాడూరిసమస్య

వంతెన అవసరం

(10రూ.లు బహుమతిపొందిన లేఖ)

మా వూరు నందిగామకి 6 మైళ్ళు. దారిలో మునేరు ఉండటంతో బస్సు సౌకర్యం లేదు. వీటి మీద వంతెన అవసరం.

సి. కోటేశ్వరరావు, పొగ్రగుడిపాడుపోస్టు, నందిగామ తాలూకా, కృ.జి.

6 అంశాల పథకం ప్రకటించి సంవత్సరమైనా ప్రభుత్వ కృషి పూజ్యం : జనసంఘ్ విమర్శ

విజయవాడ, జులై 16: ఆరుఅంశాల పథకాన్ని ప్రకటించి సంవత్సరం కావస్తూ వున్నప్పటికీ యింతవరకు రాష్ట్ర సమస్యలను పరిష్కరించటానికి ఎటువంటి చర్యలు గైకొనలేదని రాష్ట్ర జనసంఘ్ కార్యవర్గం మొన్న ఒక తీర్మానంలో విమర్శించింది.

రాష్ట్ర ప్రజల సమస్యలకు రాష్ట్రవిభజన ఒక్కటే పరిష్కారమార్గమని జనసంఘ్ కార్యవర్గం తన వైఖరిని పునరుద్ఘాటించింది. ఉద్యోగుల సర్వీసు సమస్యల పరిష్కారానికి ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయనలేదనీ, కేంద్ర నిశ్చయవిద్యాలయం ఏర్పాటు యింకా కాగితాల దశలోనే వుందని, "స్థానిక"పదంపై రాష్ట్ర పతి జారీచేసిన ప్రకటనల యిచ్చిన నిర్వచనం అవమార్గంగా అక్రమంగా వుందని జనసంఘ్ కార్యవర్గం విమర్శించింది.

ధరలను అరికట్టటానికి ప్రభుత్వం ఏమీ కృషి చేయటం లేదనీ, ఆహారమండలాలను రద్దుచేయడం ప్రజలకు పెద్దవస్తమనీ కూడ కార్యవర్గం తీర్మానించింది.

రాష్ట్రపార్టీ పార్లమెంటరీ బోర్డుకు జనసంఘ్ కార్యవర్గం యీ క్రిందివారిని ఎన్నుకున్నది. డా. పి. వి. ఎస్. రాజు, శ్రీ బంగారు లక్ష్మణ్, శ్రీ వి. ప్రకాశులు, శ్రీ బి. యల్లనారాయణ, శ్రీ ఎన్. ఎస్. ఎస్. రెడ్డి, శ్రీ పి. బుగ్గన్న, శ్రీ డి. సూర్యనారాయణ రెడ్డి.

పోలీసుశాఖపై శాసనసభ్యుల విమర్శలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 16: గ్రామీణ ప్రాంతంలో పోలీసులు ధనిక భూస్వాములు, పెట్టుబడిదారీవర్గం పట్ల పక్షపాతం వహిస్తూ పేదప్రజలపై బనాయింపబడే కేసులు తరగగా పరిష్కరించకుండా బాధిస్తూ వారికి ప్రాణసంకటంగా తయారవుతున్నారని నిన్న శాసనసభలో అన్నిపక్షాలకు చెందిన సభ్యులు పోలీసులను అతితీవ్రంగా దుయ్యబట్టారు.

అయితే పోలీసుల జీతభత్యాలు పెరగనంతవరకు వారిలో ఈనాడు ప్రబలివున్న అవినీతి, లంచగొండితనం తగ్గనివి, తమీ విధులను సక్రమంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలనే ఆసక్తి, ఉత్సాహమూ పెరగవని, వారి జీవన స్థితిగతులు మెరుగుపరచడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు గైకొనవలసివున్నదని దాదాపుగా యావన్మంది సభ్యులూ వాదించారు.

సామాన్య ప్రజాసీకం యిక్క శాంతి భద్రతలను పోలీసులు పరిష్కరించగలరనే విశ్వాసం ఆ ప్రజలలో కలిగించే విధంగా పోలీసుశాఖను సంస్కరించవలసి వస్తుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పోలీసు, జైళ్ళు, న్యాయపాలన, అగ్నిమాపకదళాలు, స్టేషనరీ, ముద్రణశాలలపై నిన్న ప్రారంభమైన రెండు రోజుల చర్చలో పాల్గొంటూ సభ్యులు ఈ విషయాలు చెప్పారు.

(శ్రీ ఎం. వేంకటాన్ (సి.పి.ఎం.) చర్చను ప్రారంభిస్తూ నిర్బంధ సంఘటనపై న్యాయవిచారణ జరపాలన్నారు. పోలీసుసంఘాలపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధాజ్ఞలు విధించటం సామాన్య ప్రజలు చాలా హింసించబడ్డారని విమర్శించారు. పక్షపాతాన్ని చెప్పి అనేకమంది అమాయకులపై రాజకీయమైన కక్షలు తీసుకుంటున్నారని దుయ్యబట్టారు.

న్యాయస్థానాలలో పోలీసులు బనాయించే దొంగకేసులకు అనుకూలంగా దొంగ సాక్ష్యం సృష్టించుకోవడానికి, అమాయకులను హింసించడానికి చట్టం వాడుకోవబడుతున్నదని ఆయన విమర్శించారు. జైళ్ళలో సెక్షన్ మురుగు దొంగ పెట్టేందుకని. ఖయిదీలకు రేషను పెంచాలని కోరారు. పరిశ్రమలాలు ప్రభుత్వ ముద్రణాలయంలోనే చేయాలని, అవధగా ఆ పత్రాలు బహిరంగం కావడాన్ని అరికట్టవలసినదని అన్నారు.

శ్రీ గంట్యాన మూర్తినారాయణ (కాం) దేశంలో శాంతి భద్రతలకు పని చేయవలసిన పోలీసులు అతిగారవంగా పని చేస్తున్నారని విమర్శించారు. కేసులు వచ్చినప్పుడు వెలల కరగడి నిర్వయాలు చేయలేని దుస్థితితో రెండు పక్షాలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. పోలీసుల జీతాలు భత్యాలు పెంచాలని, అప్పుడుగాని అవినీతిండితనం పోదని ఆయన చెప్పారు. ప్రతి కారాగారాన్ని వైద్యులు తరచుగా పరిసంగ వారిని కొకసారి దర్శించి, ఖయిదీ రోగులను పరీక్షిస్తూ వుండాలని సూచించారు.

(శ్రీ జి. ఆంజనేయశర్మ (కాం) పోలీసు అధికారుల సర్వీసు నిబంధనలు చాలా పాతవని, అవి మారిన పరిస్థితులకు అనుకూలంగా మార్చాలని, ముఖ్యంగా వారి వేతనాల పెరుగుదల అత్యవసరమని అన్నారు. కార్మిక సంబంధమైన కేసులలో కార్మిక చట్టాలను సమర్థవంతంగా నిర్వహించి న్యాయం చేకూర్చగలగడానికి ప్రత్యేక న్యాయవాదులను నియమించాలని అన్నారు. ఖయిదీలచేత పరిశ్రమలు నెలకొల్పించడం వంటి సంస్కరణలు జైళ్లలో పెద్ద ఎత్తున ప్రవేశపెట్టాలని ఆయన కోరారు.

(శ్రీ సయ్యద్ హసన్ (మజ్లిస్) ఐ.జి.పి. కారకు చేసిన భద్రతా కట్టుబాట్లు నియంత్రణ సైజాం రాజును మరిపిస్తున్నట్లు వున్నారు. సాతబట్టులలో రిక్షా లాగుకునేవారిపై పోలీసుల అమానుషత్వాలు పెచ్చు పెరుగుతున్నవని, జాబ్ గృహాలపై అదుపు పెట్టాలని అన్నారు.

(శ్రీమతి సరోజిని ఆనందబాయి (కాం), శ్రీ పీటర్‌పాల్ (కాం) పోలీసుల జీవన సౌకర్యాలు మెరుగుపరచ మన్నారు. శ్రీమతి సరోజిని ఆనందబాయి ఏజెన్సీ ప్రాంతాలలో పని చేసే పోలీసుల పిల్లలకు విద్య, ఉద్యోగ సౌకర్యాలు ప్రత్యేకంగా కల్పించమని కోరారు.

(శ్రీ కె. రంగదాసు (సి. ఎస్)కొల్లూరులో జరిగిన ఒక హత్య సందర్భంగా కేసును అణగద్రొక్కాలనే ప్రయత్నం జరిగిందని. తాను ప్రభుత్వదృష్టి కి తెచ్చినప్పుడు, పునర్విచారణ ప్రారంభంకాగా, శవపే మాయమైందన్నారు. పోలీసు ఆఫీసర్లు ఇలా చెయ్యటం ఆయన కోరారు. ఆసెంబ్లీలో పబ్లిక్ ప్రాసిక్యూషన్ అధికారుల పదవులలో ఎన్నిండుమంది తెలంగాణా వారికి ప్రమోషన్లు లభించవలసివుంటే, తెలంగాణావారు అన్న పక్షపాతంతో ప్రమోషన్ చేయడంలేదని, ఈ అన్యాయం కొనసాగుతూ ఆరు మాత్రాల సభకం గూర్చి మాట్లాడడం సబబు కాదన్నారు. అగ్నిమాపకదళాలు తాలా కాకు ఒకటి చొప్పున నెలకొల్పాలని కోరారు.

(శ్రీ బి. పోటయ్య (కాం) అగ్నిమాపక దళాలకు మంచి వాహనాలు ఇవ్వాలని, బాగా పుష్టి నీటి గొట్టాలు ఇవ్వాలని, అగ్నిమాపక కేంద్రం వున్న ప్రతిచోట ఒక చెరువు కట్టాలన్నారు.

(శ్రీ ఎన్. ఎల్లప్ప (కాం) పోలీసులు జాబ్ గృహాలను స్వాధీనపరుచుకున్నారని ఆరోపించారు. అవినీతి నిరోధక విభాగం అదిపతిగా పోలీసు అధికారిగాక సివిల్ అధికారి వుండాలని ఆయన సూచించారు.

(శ్రీ ఎన్. వెంకటరత్నం (పి. డి.) శాంతి భద్రతల పరిస్థితి మీమీ బాగా లేదన్నారు. కొందరు సభ్యులైట్లను కాల్చి చంపడంగాక, నక్సలిజం రావడానికి గల మౌలికమైన కారణాలను పరిశోధించి, పరిష్కారచర్యలు చేపట్టాలని అన్నారు.

(శ్రీ బద్దం ఎల్లారెడ్డి (క) పోలీసులు భూస్వాములు, పెట్టుబడిదారుల పక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో జరిగిన కొన్ని సంఘటనలను వుదహరించారు. సిరిసిల్లా తాలూకాలో ఒక గ్రామంలో ఒక సబ్ ఇన్‌స్పెక్టరు ఒక పేద రైతును కాల్చి చంపాడని, ఒక భూస్వాము భూమి నుంచి నీటిని తన భూమిలోకి కూడా తీసుకొనడానికి ఆ పేద రైతు చేసిన ప్రయత్నం సందర్భంగా ఈ సంఘటన జరిగిందన్నారు. పేద ప్రజలకు రక్షణ కల్పించే విధంగా పోలీసుశాఖను సంస్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

(శ్రీ కె. సూర్యనారాయణ మూర్తి (కాం) పోలీసుశాఖకు హెచ్చుమొత్తాలు కేటాయించాలన్నారు. రాజకీయవాదులు జోక్యం చేసుకోకుండా వుంటే కూలీలు, రైతులు చాలా అన్యోన్యంగా జీవిస్తారని ఆయన కమ్యూనిస్టు సభ్యుని విమర్శించ బయాలుగా అన్నారు. 80 గ్రామాలకు ప్రధాన పట్టణమైన పిఠాపురంలో అగ్నిమాపక దళం పెట్టాలని, కోర్టు భవనం కట్టించాలని ఆయన కోరారు.

(శ్రీ పి. జనార్దనరెడ్డి (పి. ఎస్.) డి. ఐ. జి. ల సంఖ్య తగ్గించి, కొంత ఖర్చు పొదుపు చేయాలని సూచించారు. ఇష్టబ్రాళాళ ఖయిదీలను సంస్కరించేశాళ అని, పోలీసు అధికారిని గాక, ఖయిదీలలో మానసికంగామార్పు తెచ్చే దృక్పథం గల వ్యక్తి, నెలరికైనా నియమించాలని అన్నారు.

(శ్రీ ఎస్. నారాయణరెడ్డి (కాం) పోలీసులే నేరాలు చేస్తూ ప్రజలకు ప్రాణసంకటంగా తయారవుతున్నారన్నారు.

ఈ దశలో సభ సమయానికి వాయిదా పడింది.

"బాలా కుమారి"

ఈ నెల పద్నాలుగున దిడ్డి శ్రీహరిరావు నిర్మిస్తున్న "ఎవరికివారే యమునా తీరే" సెట్లోకి వెళ్లాను. ఆ రోజున కృష్ణకుమారి, ప్రభాకరరెడ్డి, నిర్మల, చిన్న కుర్రాళ్లు యిద్దరు ఒక నవ్వుల దృశ్యంలో పాల్గొనడం జరిగింది. వాళ్లతోబాటు ఒక చిన్నారి నటించింది. ఆమె కళ్లలో ఆకర్షణ, ఆమె మాటల్లో మధురిమ, ఆమె ముఖంలో మోహనరూపం నన్ను పది నిమిషాలపాటు అక్కడే నిలబెట్టేసింది.

ఈ అమ్మాయి ఎవరు అని దర్శకుడు దాసరిని అడిగాను. కొత్తమ్మాయి. నెల్లూరు నివాసి. ఇందులో ఒక మంచి వేషం వేయిస్తున్నాను అన్నారు నారాయణరావు. ఆయన సాగదీసి ఆ అమ్మాయిచేత బాగా చేయించి, గొప్ప నటిని చెయ్యగలడు అన్న నమ్మకం నాకు వున్నట్టన్న నిర్మాత శ్రీహరిరావుకు చెప్పాను.

ఇంతకీ పేరేమన్నారు అని దిడ్డిని అడిగాను. శశిరేఖ అని చెప్పినా ఆ అమ్మాయికేసి అడిగారాయన. మీ యిష్టం అంది పదహారు నిండిన ఆ పడుచుపిల్ల.

బాల్యదశ అంతిమఘట్టాన్ని పూర్తిచేసి యవ్వనదశ ఆరంభ అంకంలో అడుగిడిన యీ శశిరేఖకు శరత్కాలం ఎదేయోగం వస్తుంది. జయాభవ!

చిత్రసమీక్ష :

జ్వార్ భాటా

విధి మానవుల జీవితాలలో "దాగుడు మూతలు" ఆడుకుంటుంది. ఆ దాగుడు మూతలకు గురి అయిన యువతీ యువకుల కథ బహోర్ ఫిలిమ్స్‌వారి "జ్వార్‌భాటా" (హిందీ.)

ఆదుర్తి సుబ్బారావు డైరెక్టు చేసిన ఈ చిత్రంలో అజీత్ కాంత్—ప్యారేలాల్ కూర్చిన బాణీలు విన సొంపుగా వున్నాయి. ధర్మేంద్ర, సయిరాబాను, సుజీత్‌కుమార్, వజీర్‌పాస్పేన్, రాజేంద్రనాథ్, జీవన్ ప్రభృతులు నటించారు.

జయశ్రీ టి. నృత్యం ఈ చిత్రంలో హైలైట్. ధర్మేంద్ర, సయిరా అభిమానులు చూడదగిన "జ్వార్‌భాటా" ఆంధ్రలో రాజశ్రీ

పుస్తకములు

మహాగారడీ జాల రహస్యం
ఆశ్చర్యం! అద్భుతం! దీంలో మాయం చేయుట మొదలగు జాల విద్యలు, చిట్కా పేక ట్రిక్కులు ఇంకా సుమారు 500 రహస్యాలు గలవు. పోస్టు ఖర్చులో రూ. 5—00.
MEENA & Co. P.B.No.257, Madras-1

పుస్తకములు

శ్రీ రాఘవేంద్ర నూతన మూల్యాంక పద్ధతి సబ్జెక్ట్ పుస్తకాలు
[Year Plan & Monthwar Plan]
1, 2, 3, 4 వ తా. 1 కి రు. 2—00
5, 6, 7 వ 1 కి రు. 3—00
3, 4, 5, 6, 7 తరగతుల గైడ్స్.
1 వ తా. శ్రీ రాఘవేంద్ర వాచకము 0.85
2 వ తా. శ్రీ రాఘవేంద్ర వాచకము 1.00
శ్రీ రాఘవేంద్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-1.

ప్రకటన

ఉచిత భోజన వసతి, పుస్తకములు యిచ్చి 1976 సంవత్సరం, మెట్రిక్యులేషను, బాషా ప్రవీణ ఎంట్రన్స్ పరీక్షలకు సంసిద్ధులగుదురు. స్త్రీలు 18—30 సంవత్సరముల మధ్య వారై భర్తృహీనులు, నిరాదరణ యుండ వలెను. 2 వ ఫారము చదివిన స్త్రీలు అప్లికేషను చేయవచ్చును. దరఖాస్తులు చెల్లని కాగితముపై వ్రాసి 30—7—74 లోపు పంపవలెను. సెక్రటరీ, వెంకటేశ్వర స్త్రీ సేవాసదన సంస్థ, విద్యా కేంద్ర మునసబ్. ఎస్. ఎస్. మెట్ట, రాజమండ్రి—1.

నోటీసు

ఈ క్రింది విషయములో సంబంధించిన వారికందరికీ ఇందుమూలముగా తెలియజేయునదేమనగా:— అనంతపురంజిల్లా గుంటకల్లు కాపురస్థులలేటు అత్తివిల్లి కాశీశ్వరరావుగారు— భార్య లక్ష్మీకాంతమ్మలనేనన్నవారసింహం అనేకుమారుని రాన బొండఇందిరమ్మ అనేకూతురును, మరియుగుంటకల్లులో భాగ్య నగరంలోని నం. 7/71 గల 'పారీతసనిలయము' అన ఇంటిని, స్థలాన్నీస్థిరాస్తిగా వదిలిమరణించినారు. నేను, ఈఇంటిలోవిసిన్నూ అందున్నైన వస్తే అద్దెలను, లాభాలను వసూలు చేసుకుంటూ ఉన్నాను. నా కుమారుడు అత్తివిల్లి నరసింహం— నాకు గాని నా కూతురుకిగాని తెలియకుండాను, మాలో ప్రవర్తించకుండాను పై ఇంటిని అమ్మివేయుటకు ప్రయత్నిస్తున్నాడు. అటువంటి అమ్మకం ఏదీచెల్లదనీ, నన్నుగాని నా కూతురునిగాని బంధించరనీ, ఎవరయినా తమ స్వంత బాధ్యత పట్టాపైన కొనుక్కోవలసివుంటుందనీ ఇందుమూలముగా హెచ్చరిస్తున్నాను.
సం॥ అత్తివిల్లి లక్ష్మీ కాంతమ్మ, గుంటకల్లు తేది. 15.7.74

స్త్రీ శిశు సంక్షేమ నిధుల పెంపునకు ప్రతిపాదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16: పంచాయతీ రాజ్య సంస్థలకు మహిళలు, బాలల సంక్షేమం కోసం కేటాయిస్తున్న రాష్ట్ర శాఖ నిధులను 10 శాతానికి పెంచాలని ఆ సంస్థలు చేసిన ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నదని స్త్రీ సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి ఎం.అర్జీత్ తేజ నిన్న శాసనసభలో చెప్పారు.

తమశాఖ నిధులలోపై చర్చకు జవాబిస్తూ, ఇవాళటి 60 శాతంగా గల స్త్రీలు, బాలల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఒక మంత్రిత్వశాఖను ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటగా ఏర్పాటు చేసిందనీ, వారి సంక్షేమం పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబరచాలన్నది రాష్ట్ర ప్రభుత్వ విధానమనీ మంత్రి అన్నారు.

ప్రతి కుటుంబంలో ఆదాయం పెంచడానికి స్త్రీలకు ప్రత్యేక వృత్తులలో శిక్షణ యివ్వడం కోసం తమశాఖ గట్టి కృషి చేస్తున్నదని కూడా ఆమె అన్నారు.

మంత్రి సమాధానానంతరం నిధి యీ శాఖ పద్దును ఆమోదించింది.

చర్చలను భగ్నంచేసే ప్రయత్నం: బేగ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూలై 16: కాశ్మీరు భవిష్యత్ వ్యవస్థపై సమ్మతం జరుగుతున్న చర్చలను భగ్నం చేయడానికి మీర్‌వాయిజ్ మౌలానా నాయకుడు అధ్యక్షత వహిస్తున్న అవామీ కార్యాచరణ సంఘం, జమాత్—ఇ—ఇస్లామీ కొంతమంది కాంగ్రెసువాదులు తదితర స్వలాభపరులు ప్రయత్నిస్తున్నారనిపై బిస్టెల్ ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ మీర్జా అఫ్జల్ బేగ్ ఆరోపించారు.

శ్రీనగర్‌లో ఫ్రంట్ కార్యకర్తలు, అవామీ కార్యాచరణ సంఘం సభ్యులమధ్య జరిగిన సంఘర్షణలను గురించి ప్రస్తావించి ఈ సంఘర్షణలు ముందుగా ఆలోచించి చేసినట్టివిగా కనబడుతున్నాయని, ఒక పరిష్కారాన్ని సాధించడానికి తాము సాగిస్తున్న కృషిని భగ్నంచేయడమే ఈ సంఘర్షణల లక్ష్యాలని ఆయన పి.టి.ఐ. విలేఖరితో మాట్లాడుతూ చెప్పారు. ఫ్రంటు ప్రత్యర్థుల పట్ల కాశ్మీరు పోలీసులు పక్షపాతాన్ని చూపించారని ఆయన ఆరోపించారు.

టెస్ట్ ట్యూబ్ బాలలు

శాస్త్రజ్ఞుల అపూర్వ విజయం

లండన్ (ఇంగ్లండ్), జులై 15: టెస్ట్ ట్యూబ్ పిల్లలను సృష్టించటంలో వైద్యశాస్త్రజ్ఞులు అపూర్వ విజయం సాధించారు.

స్త్రీ పురుష జననేంద్రియాలను ఒక టెస్ట్ ట్యూబ్‌లో సంయోగ పరచి అబోర్టరీలోనే ఒక పసిగుడ్డును తయారు చేయటమే ఈ ప్రక్రియ. ఈ ప్రక్రియ ద్వారా స్త్రీ పురుష కణాల సంయోగం జరిగి గుడ్డు ఏర్పడి పెరుగటం ప్రారంభం అగాగానే దానిని స్త్రీ గర్భంలోకి నెట్టి తారు. అక్కడ అది పెరిగి పెద్దదవుతుంది.

లీడ్స్ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ రాబర్ట్ ఎడ్వర్డ్స్ ఈ విషయం వెల్లడిస్తూ ఇలాంటి టెస్ట్ ట్యూబ్‌పిల్లలు ఎలోపలో పున్నారనీ, ఒక పిల్లవాడు బ్రిటన్‌లో జన్మించాడనీ అన్నారు.

ఈ పిల్లలందరూ యిప్పుడు తప్పటడుగులు వేస్తున్నారనీ, వీరిలో పెద్దబిడ్డ వయస్సు ఇప్పుడు 18 మాసాలని ఆయన అన్నారు.

టెస్ట్ ట్యూబ్ పిల్లల ఉత్పత్తి విషయంలో శాస్త్రజ్ఞులు విజయం సాధించి చాలాకాలమైనా వైద్యశాస్త్రానికి సంబంధించిన కొన్ని కారణాలవల్ల, రహస్యగోపన అవసరతవల్ల ఈ విషయం యింతవరకూ వెల్లడించబడలేదని ఆయన వివరించారు.

హోటల్ నీళ్ల టాంకులో శవం

విజయనగరం, జులై 15: స్థానిక హోటల్‌లోని నీళ్ల టాంకులో 25 ఏండ్ల యువకుని శవం తేలుతుండగా మొన్న బుధవారం నాడు కనుగొన్నారు. అదే హోటల్‌లో పనిచేస్తున్న తాళ్లపూడి అప్పలనాయుడు అనే కార్మికునిదిగా ఆ శవాన్ని గుర్తించారు. అప్పలనాయుడు ఆ రోజు ఉదయం 9.30 వరకు పనిచేస్తూనే వున్నాడని, ఉదయం 11 గంటలకు అతడి శవం నీళ్ల టాంకులో తేలుతుండగా ఒక హోటల్ పనివాడు కనుగొన్నాడని హోటల్ యాజమాన్యంవారి ద్వారా తెలిసింది. పోలీసులు ఈ కేసును గురించి దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

పోలీసుశాఖ ఆధునికీకరణ: ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 16: "కేంద్ర కార్యక్రమంలో భాగంగా పోలీసు ఆర్థిక సహాయంతో చేపట్టిన పోలీసు శాఖ ఆధునికీకరణ పథకం క్రింద రాష్ట్ర ఫారెన్సిక్ సైన్స్ లేబొరేటరీ పెద్దగిలో నేర దర్యాప్తులకు సంబంధించిన శాస్త్రీయ సిద్ధాంతాల కోసం రు. 10 లక్షలు కేటాయించబడినవి. ప్రస్తుతం పని చేస్తున్న బస్సు యూనిట్లకు తోడుగా కనీసం నెమ్మదిగా, కదుపు, ఖమ్మం నిజామాబాద్‌లలో మరో బస్సు పంచార లేబొరేటరీ, దర్యాప్తు యూనిట్లు ఏర్పాటు చేయాలని తలపెట్టబడింది" అని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న శాసన సభలో 74—75 పోలీసు శాఖ పద్దును ప్రవేశపెట్టుతూ చెప్పారు.

"సి.బి.సి. శాస్త్రీయ విభాగాన్ని ఫారెన్సిక్ సైన్సు లేబొరేటరీ స్థాయికి పెంచేందుకు గాను ఇద్దరు అదనపు డైరెక్టర్లు, తదితర సిబ్బందిని మంజూరు చేశాం.

"ప్రత్యేకాంధ్ర ఆందోళనలో పోలీసుల కృషిని ముఖ్యమంత్రి అభినందించారు. ఈ ఆందోళన కాలంలో రవాణా, ఇంధనం భర్తులకు కూడా అయిన వ్యయంగా రు. 30 లక్షల 50 వేలు మళ్లించబడింది.

"పోలీసు గృహ నిర్మాణసంస్థ 857 గృహాలను నిర్మించింది. ఈ సంస్థ ఆస్తులు తాకట్టు పెట్టి నిర్మాణ, పట్టణ, అభివృద్ధి కార్పొరేషన్ నుంచి రు. 80 లక్షల ఋణాన్ని సేకరించగలిగింది. ఈ మొత్తాన్ని 10 సంవత్సరాలలో తిరిగి చెల్లించవలసి వుంటుంది. ఈ మొత్తంలో 631 క్వార్టర్లు నిర్మించడం జరుగుతుంది. వివిధ వర్గాలకు చెందిన 850 క్వార్టర్లు నిర్మించేందుకు రు. 1 కోటి ఋణం భద్రపరచడానికి కూడా గృహ నిర్మాణ, పట్టణప్రాంత అభివృద్ధి కార్పొరేషన్ వాగ్దానం చేసింది. జీవిత బీమా సంస్థ నుంచి రు. 1 కోటి ఋణం తీసుకోవాలని కూడా కార్పొరేషన్ ఆలోచిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ పోలీసు గృహనిర్మాణ సంస్థ [illegible] నిర్మాణాన్ని చేపట్టి పోలీసు శాఖ పద్దును ప్రవేశపెట్టుతూ చెప్పారు.

"సి.బి.సి. శాస్త్రీయ విభాగాన్ని ఫారెన్సిక్ సైన్సు లేబొరేటరీ స్థాయికి పెంచేందుకు గాను ఇద్దరు అదనపు డైరెక్టర్లు, తదితర సిబ్బందిని మంజూరు చేశారు.

"ప్రత్యేకాంధ్ర ఆందోళనలో పోలీసుల కృషిని ముఖ్యమంత్రి అభినందించారు. ఈ ఆందోళన కాలంలో రవాణా, ఇంధనం భర్తులకు కూడా అయిన వ్యయంగా రు. 30 లక్షల 50 వేలు మళ్లించబడింది.

"పోలీసు గృహ నిర్మాణసంస్థ 857 గృహాలను నిర్మించింది. ఈ సంస్థ ఆస్తులు తాకట్టు పెట్టి నిర్మాణ, పట్టణ, అభివృద్ధి కార్పొరేషన్ నుంచి రు. 80 లక్షల ఋణాన్ని సేకరించగలిగింది. ఈ మొత్తాన్ని 10 సంవత్సరాలలో తిరిగి చెల్లించవలసి వుంటుంది. ఈ మొత్తంలో 631 క్వార్టర్లు నిర్మించడం జరుగుతుంది. వివిధ వర్గాలకు చెందిన 850 క్వార్టర్లు నిర్మించేందుకు రు. 1 కోటి ఋణం భద్రపరచడానికి కూడా గృహ నిర్మాణ, పట్టణప్రాంత అభివృద్ధి కార్పొరేషన్ వాగ్దానం చేసింది. జీవిత బీమా సంస్థ నుంచి రు. 1 కోటి ఋణం తీసుకోవాలని కూడా కార్పొరేషన్ ఆలోచిస్తున్నది. ఆంధ్ర

అదనపు లాభాల పంపిణీ నిర్బంధాలను వివరిస్తూ కొత్త ఆర్డినెన్సు జారీ

న్యూఢిల్లీ, జులై 16: జులై ఆరవ తేదీన జారీ చేసిన ఆర్డినెన్సు ప్రకారం డివిడెండ్‌ల రూపేణా కంపెనీల అదనపు లాభాల పంపిణీపై విధించబడిన నిర్బంధాల విషయాలో నెత్తించవలసిన వస్తువులో సహా ఇతర వస్తువులను నిషేధించినమీదట లాభాలకు మాత్రమే పరిస్తుందని నిపుణులు న్యాయశాఖ నిన్న సాయంకాలం ఒక ఆర్డినెన్సు జారీ చేశారు.

1956 వ సంవత్సరం కంపెనీల చట్టం 205 వ సెక్షను క్రింద తరుగు లెక్కలకు కూడా అవకాశం వుంటుందని కొత్త ఆర్డినెన్సు వివరం చేసింది.

అదేరోజు నిన్న చట్టం క్రింద, లేదా నిబంధనలో అమలులో వున్న ఆటువంటి చట్టాల క్రింద చెల్లించవలసిన ధరావతి వస్తువు, కంపెనీల లాభాల స్వాధీనచట్టం (1964 క్రింద చెల్లించవలసిన వస్తువులు నిషేధించబడిన మీదట వుండే అదనపు లాభాలకు మాత్రమే నిర్బంధాలు పరిస్తాయని కంపెనీల చట్టం 205 వ సెక్షను క్రింద తరుగు లెక్కకట్టే నదుపాయం కూడా వుందని కొత్త ఆర్డినెన్సులో వివరం చెయ్యబడింది.

ఇది జారీచెయ్యబడిన మీదట నిన్న బొంబాయిలో షేర్ విలువలు పడిపోయిన సూచనల కన్పించాయి.

స్టాక్ మార్కెట్‌లో నిన్న వ్యాపారం జరగలేదు.

ఆరోగ్యంగా వుండేందుకు కుమార దర్శకులు
డా రాయ్ (Govt Regd)
సెక్ ప్రెసిడెంటు
(ఇవన్ రోగ నివారణ నిపుణులు) సంప్రదింపు వేళలు ఉ 8 నుండి రా 9.30
రాయ్ మెడికల్ హాల్
అరంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ—3
ఫోన్ 74638

GUARANTEED ELECTRICAL SWITCHES
ANCHOR
Bansons 2141-JEL

నీటితో కార్లలో ఇంధన వాడకాన్ని తగ్గించే సాధనం

లండన్లు, జులై 16: నీటిని వుపయోగించి పెట్రోలు వాహనాలు వాడే పెట్రోలు, డీసెల్ మోటార్ల వాడకాన్ని సరైన రీతిలో తగ్గించే సాధనం నిన్న ఇక్కడ చూపబడింది.

ఈ సాధనంలో ఇంధనాలతోపాటు నీరు కొత్తగా వుపయోగింపబడుతుందని, అది బాగా మండుతుందని, అన్ని రకాల మోటారు వాహనాలలోనే కాకుండా ఇటువంటి ఇంధనాన్ని దేనిలో వాడినా ఇంధనం ఆదా అవుతుందని కొన్నేళ్లక్రితం ఉక్కు తయారీ 'భారతి పద్ధతి'కి అంతర్జాతీయ పేటెంటును తీసుకున్న శ్రీ ఇక్బాల్‌కృష్ణ భారతి నిన్న పి.టి.ఐ. విలేఖరికి తెల్పారు.

ఆయన ఇంధనం ఆదా అవుతుందని బుజువు చేయడానికి భారత్‌లో తయారు చేయబడిన ఒక కారును నడిపి చూపించారు.

కారు రహదారిపై గంటకు దాదాపు కిలోమీటర్లు, ఎనిమిదయుదు కిలోమీటర్ల మధ్య వేగంతో ప్రయాణం చేసింది.

శ్రీ భారతి తాను కనిపెట్టిన ఈ సాధనాన్ని గురించి న్యూఢిల్లీలోని రవాణా కంట్రోలరుకు తెలియజేశారు. ఆయన జీపులను తయారుచేసే ఒక ప్రఖ్యాత కంపెనిని ఈ సాధనాన్ని పరీక్షించవలసిందిగా కోరారు.

దానితో ఆ కంపెనినుండి దాదాపు ఇరవై మంది టెక్నీషియన్లు ఇక్కడికి వచ్చి ఈ సాధనం ఎలా పని చేస్తున్నదో సవిస్తరంగా పరిశీలించారు. ఈ సాధనం అమర్చబడిన కారులో ఇంధనం పొదుపు అవుతున్నదో లేదో, కారు మామూలుగా ఎలా పని చేస్తున్నదీ పరీక్షించి చూడటానికి వారు చాలాదూరం కారులో వెళ్లివచ్చారు.

ఈ సాధనంలో మండే వాయువు ఉదజని, మండడానికి సాయపడే ఆక్సిజనితో కూడిన ఆవిరిని పెట్రోలు లేక డీసెల్ వాయువులతో కలపడంవల్ల ఎంజినుకు తక్కువ శక్తి ఎక్కువ కావడమే కాకుండా ఇంధన వాడకం కూడా తగ్గుతుంది.

అఖిల భారత చేనేత సమావేశము

తృతీయ అఖిల భారత చేనేత సమావేశము
1974 జులై 24 వ తేదీ నాడు
న్యూ ఉడ్‌లాండ్స్, ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్,
మద్రాసు-600004

నందు గల సమావేశముల హాలునందు జరుపబడును
చేనేత పనివారు మరియు చేనేత పరిశ్రమకు సంబంధించిన ప్రతియొక్కరు యీ సమావేశమునందు పాల్గొని, దీనిని యత్రదము చేయగోరడమైనది
ఎం సోమన్న,
కన్వీనర్ & ప్రెసిడెంట్,
అఖిల భారత చేనేత వస్త్రముల మార్కెటింగ్ కోఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేచనముతో
చికిత్సను పొందండి
శస్త్రచికిత్స
అవసరములేదు!

ESTD:1921 P.S తారపావిన్స్

తూందు 100% గ్యారంటీ పోటర్‌ప్రూఫ్
లారీలకు, బస్సులకు, పడవలకు, ఫ్యాక్టరీలకు, మీకుకావలసినన్నైజులలో అత్యుత్తమము
చెన్నపోలుల సూర్యనారాయణరావు & సన్స్
ఫోన్ 30135 సాబుర్బర్కరోట్ మాగో జిల్లా.

బీహార్‌లో విద్యాసంస్థలు పునఃప్రారంభం

పాట్నా, జులై 16: నాలుగు మాసాల తరువాత పాట్నాలోని కళాశాలలు, విశ్వవిద్యాలయ పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులు నిన్న తిరిగి ప్రారంభమైనాయి. కాని విద్యార్థుల హాజరు చలుగా వుంది.

ఒక సంవత్సరంపాటు విద్యాసంస్థలను మూసివేయాలని అవతల ఛాత్ర సంఘర్ష సమితి ఆందోళన సాగిస్తూ వుండగా, యీ సంస్థలు తెరువబడ్డాయి.

విశ్వవిద్యాలయము, కళాశాలల ప్రాంతాలలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయబడింది. పోలీస్ కిటాలు ఆ ప్రాంతాల్లో నిర్విరామంగా సంచరించాయి.

లా కాలేజీలోను, మగధ విశ్వవిద్యాలయానికి అనుబంధితమైన కామర్స్ కాలేజీలోను ఒక్క విద్యార్థిగూడా హాజరుకాలేదు. సైన్స్ కాలేజి, పాట్నాకాలేజ్, బీహార్ నేషనల్ కాలేజి మగధ మహిళాక శాశాల పాట్నా వుమెన్స్ కాలేజి లలో చాలా కొద్దిమంది మాత్రం హాజరైనారు. దానాపూర్ కాలేజిలో మాత్రం హాజరు మామూలుగావున్నట్టు తెలియజేయబడింది.

ఇక తూర్పు పాట్నాలో గురుగోవింద్ సింగ్ కాలేజి, హోరియంటల్ కాలేజి మహిళా మహావిద్యాలయం నేడు తెరిగి తెరువబడ్డాయి. అయితే హాజరు చాలా చలుగా వున్నట్లు తెలుస్తున్నది.

జనా ఆళుగు వారంతో తెరువబడిన ఇంజనీరింగ్ కాలేజి, మెడికల్ కాలేజిలలో మాత్రం కొంతమంది విద్యార్థులు కనిపించారు. అయా కళాశాలల ప్రాంతాలను దర్శించిన విలేఖరులు తెలియజేశారు.

చాలామంది టీచర్లు హాజరు

నాలమంది అధ్యాపకులు డ్యూటీకి హాజరైనారు. పాట్నా కాలేజి ప్రాంతంలో ఆవరణలో ప్రవేశించబోతున్న ఒక అధ్యాపకుణ్ణి అడ్డగించటానికి యత్నించినట్లు అలా పంపబడిన ఒక విద్యార్థిని పోలీసులు అరెస్టు చేశారు.

పాట్నా బంద్‌కు ఛాత్ర సంఘర్ష సమితి యిచ్చిన పిలుపు కొంతవరకు మాత్రమే జయప్రదమైంది. చాలా దుకాణాలు మూసివేయబడగా, నగరంలో చాలా బస్సు, సైకిల్ రిక్షాలు తిరుగుతూనే వున్నాయి.

పాలిటెక్నిక్ రాంచీలో విద్యార్థి ఆందోళన కనిపించనందున, కొంతమంది అధ్యాపకులు డ్యూటీకి హాజరు కాలేకపోయారని తెలియవచ్చింది.

కూరగాయల నిధిలో, పేదల నిధిలో మామూలుగానే తెరువబడ్డాయి. కొన్ని ప్రభుత్వ సంస్థలు బస్సులు తిరుగుతున్నాయి.

మద్రాసు మార్కెట్

మద్రాస్, జులై 16:

పెండి ధరలు

పెండి కిలోగ్రాం 1115—00. పెండి చిల్లర ధర 10 గ్రాం 11—25 కిలో సిల్వర్ కిలో గ్రాం 1110—00.

బంగారం ధరలు

1 గ్రాం చిల్లరగా 50—25 స్టాండర్డ్ బంగారపు 10 గ్రాములు 530—00.

వేరుశనగ నూనె

100 కిలోగ్రాముల టిన్ ధర నామినల్ 700. అమ్మకం పన్ను అదనం. చిల్లర ధర కిలో 1 కి 7—70.

ఆముదం

100 కిలోగ్రాముల తిరుచినాపల్లి నామినల్ టోకుధర తెలుపలేదు. చిల్లర ధర 625.00 పేలం లోటస్ బ్రాండ్ 16.05 కిలోగ్రాంపై 1 కి 99—00

కొబ్బరి నూనె

స్టీల్ డబ్బాలో. మాలీ టన్ను 1 కి 16—06 కిలో గ్రాం ఏ 196 టు 205—00

వేరుశనగ పిండి

69 కిలోగ్రాముల బస్తా ఓ ఏ నామినల్ జెట్ క్వాలిటీ 76—00

మిరపకాయల నూనె

ఆగిమార్క్ 7 కిలో గ్రాం 147—50 పేర్కొనబడ్డాయి.

చిల్లర ధర కిలో 1 కి 9—00

పసుపు

కొచిన్‌మార్కెట్ ధర 407 టు 409

బెంగుళూరు రేసుల ఎంపికలు

(అశ్వమోష్)

బెంగుళూరు, జులై 16: బుధవారం బెంగుళూరులో జరిగే రేసులకు ఎంపికలు:

మొదటి రేసు
1. పేడి కిడ్
2. హోవర్ అప్ ఖాన్
3. రాయల్ జస్టిస్
అప్‌సెట్: లిటిల్ పెడియస్

రెండవ రేసు
1. గ్రీన్ స్ట్రీక్
2. నెల్ కర్వ ఎవ్
3. యోగిరాజ

మూడవ రేసు
1. విక్టోరియా పార్క్
2. ప్రిన్స్ ఆరంజ్
3. ట్రాక్ మ్యూజిక్

నాలుగవ రేసు
1. మూవి మాన్
2. డెవిల్
3. స్వీట్ మెలోడి

ఐదవ రేసు
1. క్వాడ్ బర్స్ట్
2. సోనిక్ బూమ్
3. రాయల్ రిస్క్

ఆరవ రేసు
1. గ్రాండ్ మార్క్
2. పైప్ పైట్జీ
3. రాజీ జాని

ఏడవ రేసు
1. కలర్ స్టార్
2. డైమండ్ అనితా
3. ఒప్సీ యు

ఎనిమిదవ రేసు
1. క్రీమ్ మర్చంట్
2. రిజెక్టెడ్
3. డే డ్రీమ్

జాకపాట్: 2, 4, 5, 6, 7 రేసులు
ట్రిబుల్: 4, 6, 7 రేసులు
డబుల్: 6, 7 రేసులు
సూపర్ సెల్వా: 5, 7 రేసులు

140 అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వ యోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16: ఆంధ్ర సంస్థానాల కాలంలో దళవాయిగా, ప్రస్తుతం అగ్నిమాపక కేంద్రాలు లేని, తాలూకా కేంద్రాలు సహా పట్టణాలు అన్నింటిలోను 140 అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేయడానికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వం పరిశీలనలో వున్నాయని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న శాసనసభలో చెప్పారు.

అగ్నిమాపక శాఖ పద్దును ప్రతిపాదిస్తూ ముఖ్యమంత్రి ఒక్క అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుచేయడానికి రు. 1.45 లక్షల అవసరమవుతుందని అన్నారు. 1974—75 లో యీ పద్దు క్రింద రు. 8357000 వ్యయం చేయదలచామన్నారు.

స్టేషనరీ, ముద్రణశాఖ పద్దు క్రింద రు. 3,00,31,000 అయ ఖర్చును ప్రతిపాదిస్తూ ముఖ్యమంత్రి శాసనసభలో పద్దును ప్రవేశపెట్టారు.

అనంతపురం రోటరీక్లబ్

అనంతపురం జూలై 15: స్థానిక రోటరీ క్లబ్ సూచన కార్యవర్గం ఎదుట వీధికాలువలు యిచ్చిన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పోలీసు ట్రయినింగ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కె. అనుమప్ప వెట్టి సమాజానికి క్లబ్ చేస్తున్న సేవలను ప్రశంసించారు.

కేంద్రంలో గట్టి ప్రతిపక్షం

స్వతంత్రపార్టీ కృషి

బెంగుళూరు, జూలై 16: కాంగ్రెసుకు అదనపులో పోటీ ఎదురు అవసరమైనదే ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు జాతీయస్థాయిలో కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా గట్టి ప్రతిపక్షాన్ని ఏర్పాటు చేసుకోవడం ఇప్పుడు అవసరమని ఆంధ్ర ముఖ్యమంత్రి స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి అన్నారు.

నిన్న బెంగుళూరు విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ, ఇందుమూలగా దేశంలోని కాంగ్రెసేతర శక్తులన్నీ ఒక్కటి కావలసి వస్తుందనీ, ఇందులో 90 శాతం అధికారాలు కేంద్రీకరించబడి వున్నదనీ, గనుక ప్రాంతీయపార్టీలకు అధికారాలు కావాలనీ, ఆయన అభిప్రాయపడ్డారు. డి. ఎం. కె. అధినేత, [illegible] కరుణానిధి [illegible] ఆయన పార్టీ లక్ష్యం [illegible] పార్టీలను ఏకం చేయడమని నిన్న పేర్కొన్నారు.

COLLEGE OF ENGINEERING TECHNOLOGY

స్టర్లింగ్ రోడ్, మద్రాస్-600034

ఈ క్రింది కోర్సులందు విద్య బోధించును.
(ఎ) ఆటోమొబైల్ డిప్లొమా-ఎస్.ఎస్.ఎల్.సి లకు (తప్పినవారికికూడా)
(బి) బి.ఇ.కి సమానమైన ఏ.ఎం.ఐ.ఇ-ఎస్ ఎస్ ఎల్.సి, పి.యు.సి. & బి.ఎస్.సి లకు

హాస్టల్ వసతి గలదు. ప్రాస్‌పెక్టస్‌నకు రు 3/- పంపండి.
పోస్టల్ ట్యూషన్‌కూడా గలదు. విజయము తప్పక లభిస్తుంది.

కర్నూలు మునిసిపాలిటీ, కర్నూలు

టెండరు నోటీసు

నిర్ణీత ఫారములలో, ఎర్నెస్టు డిపాజిట్ మొత్తముతో సహా సీలువేసిన టెండర్లను యీ క్రింది సంతకముదారునిచే గాని లేక వారిచే అనుమతింపబడిన వారిచే గాని తేది 26—7—74 సా. 4 గంటల వరకు అందుకొనబడును. ఈ టెండర్లు అదే దినమున సా. 4—30 గంటలకు ఆ సమయమునందు హాజరైయున్న టెండరర్ల యెదుట తెరువబడును. ఇందుకు సంబంధించిన టెండరు డాకుమెంట్లు పొందుటకు ఆయా పనికి యెదురుగా తెలుపుబడిన టెండరు ఖరీదు చెల్లించి, నేది 15—7—74 నుండి 25—7—74 వరకు పనిదినములలో సా. 3 గంటలనుండి సా. 5 గంటలవరకు మునిసిపల్ ఇంజనీరు వారినుండి పొందవచ్చును.

వరుస నెంబరు	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	ఇ. ఎం.డి. మొత్తము	టెండరు డాకుమెంట్ వెలువ
		రు.	రు.	రు.పై.
1.	కర్నూలు టవునునందలి మునిసిపల్ పంపింగు స్టేషనులకు విడిభాగములు సప్లయి చేయుట.	22,200	558	15.30
2.	వాటర్ సప్లయి డిస్ట్రిబ్యూషన్‌నకు గ్లాయిస్ వాల్వులు సప్లయి చేయుట.	13,000	373	10.20
3.	1974—75 నకు స్టేబుల్ క్లీనింగ్ పొడరు సప్లయి చేయుట.	10,000	250	6.10
4.	1974—75 నకు రోడ్ వాటర్‌వర్క్స్ నకు సల్ఫేట్ ఆఫ్ అల్యూమినా (స్ఫెరిక్) సప్లయిచేయుట.	30,000	750	10.20

కర్నూలు మునిసిపాలిటీ, కర్నూలు 4—7—74.
(సం) బి. రామారావు, కమిషనర్ & స్పెషల్ ఆఫీసరు.

జాతీయ విజ్ఞానశాస్త్ర ప్రావీణ్యాన్వేషణ పరీక్ష 1975

(ఎ) బి.ఎస్.సి. నుండి పి.హెచ్.డి. స్థాయివరకు ప్రతిభా విజ్ఞానశాస్త్రములచదువుటకు మరియు (బి) వ్యవసాయ విజ్ఞాన శాస్త్రములందు డాక్టరేట్ స్థాయి వరకు మరియు అగ్రికల్చరల్ ఇంజనీరింగ్‌లో యూ బి.ఎస్.సి. నుండి పి.హెచ్.డి. వరకు గల కోర్సులు చదువుటకు విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు మంజూరు చేయుటకై పై పరీక్షలు నిర్వహింపబడును.

ఎన్‌సిఇఆర్‌టి వారు తేది 2 జనవరి 1975లో ఈపరీక్షను ఇండియాలో కొన్ని యెన్నుకొనబడిన కేంద్రాలందు జరిపెదరు. (అగ్రికల్చర్ మరియు అందును సంబంధించిన సైన్సులకు చెందిన స్కాలర్‌షిప్పులు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసర్చ్ వారిచే మంజూరు చేయబడును). పరీక్షభాష: పరీక్ష ఇంగ్లీషు భాషలోగాని లేక గుర్తింపబడిన ప్రాంతీయ భాషలోగాని జరుపబడును. విలువ: ఈ స్కాలర్‌షిప్పుల వెలువరి విలువ (మార్పునకు అవకాశంగలదు) బి.ఎస్.సి. వారికి రు. 150, ఎం.ఎస్.సి. కి రు. 250, మరియు పి.హెచ్.డి. కి రు. 350 ఇవ్వబడును. అర్హతలు: నేషనల్ స్కాలర్‌షిప్ పరీక్షద్వారా జనరల్ సైన్సు/అగ్రికల్చరల్ సైన్సును సంబంధించిన 3 సంవ్స డిగ్రీ కోర్సు తాలూకు మొదటి సిద్ధాంతియందు 1975 జూన్/జూలైలో ప్రవేశంపొందుటకు అర్హతగలిగివున్నవారు, సైన్సు సబ్జెక్టులో మొత్తం సీట్ల కనీసం 55% లోగల పరీక్షయందు పొందియున్నచో ఈ రెండు సంవత్సరాల వారికి అర్హత కావచ్చును.

దరఖాస్తు ఫారములు: దరఖాస్తు ఫారములను ఇచ్చితముగా పంపగోరువారు, విద్యార్థులు ప్రధానాధికారులనుండి ఉత్తరాలు ఎన్‌సిఇఆర్‌టి వారికి 1974 జూన్ 31 వ తేదీలోగా చేరునట్లు పంపవలెను. అభ్యర్థులు నేరుగా కూడా ఎన్‌టిఎస్ యూనిట్ (ఎన్‌సిఇఆర్‌టి) ప్రధానాధికారికి 1974 ఆగస్టు 31 వ తేదీలోగా వ్రాయవచ్చును. అట్లు వ్రాయున

ఆస్ట్రేలియా ఉత్తరంగా జరుగుతున్నదా?

లోబోరా (కాలిఫోర్నియా), జులై 16 భూగోళ శాస్త్రానికి సంబంధించిన నూతన విషయాలను అన్వేషించటంకోసం ప్రపంచంలోని సముద్ర గర్భాలలో ఆరుసంవత్సరాల పాటు రంధ్రాలు తొలిచి పరిశోధన నిర్వహించిన ఒక నౌక, అద్భుతమైన అనేక నూతన అంశాలతోపాటు సముద్రగర్భాలలో విస్తారమైన ఖనిజసంపద ఉనికిని గురించిన సాక్ష్యాధారాలను కనుగొన్నది. భూఖండాల నిర్మాణానికి సంబంధించిన సమాచారాన్నిగూడా యీ నౌక గ్రహించింది.

'గ్లోమర్ చాలెంజర్' అనే యీ నౌక యీ పరిశోధన కార్యక్రమాన్ని అమెరికా విజ్ఞాన శాస్త్ర సంస్థ కోసం నిర్వహిస్తున్నది.

ఇక్కడి స్క్రిప్స్ సముద్ర విజ్ఞానశాస్త్ర సంస్థ నిర్వహిస్తున్న యీ ప్రాజెక్టు మేనేజర్ శ్రీ మెల్విన్ పీటర్ సన్ యీ అన్వేషణ కార్యక్రమం ద్వారా తెలుసుకొన్న కొన్ని నూతన అంశాలను వెలడించారు.

అస్ట్రేలియా ఖండం ఒకప్పుడు అంటార్కిటికాతో కలిసివుండేది. ఖండం యిప్పటికీ నెమ్మదిగా ఉత్తరాభిముఖంగా జరిగిపోతున్నది.

భూఖండాలు ఎట్లా దేశాలైపోయాయో తెలుసుకోడానికి యీ పరిశోధనలో దృష్టాంతం కనిపించిందని శ్రీ పీటర్ సన్ చెప్పారు. ప్రాచీన కాలంలో బ్రహ్మాండమైన అగ్నిపర్వతాల పేలుళ్ళు సంభవించిన చిహ్నాలు గూడా కనుగొనబడ్డాయి.

మధ్యధరా సముద్రాన్ని గురించి యింకొక అద్భుతమైన విషయం కనుగొనబడింది. మధ్యధరా సముద్రం 60 లక్షల సంవత్సరాల క్రిందట ఎండిపోయింది. ఇప్పుడు జిబ్రాల్టర్ వున్నచోట పూర్వం వుండిన ఒక జలద్వారం నుండి సాతంనుంచి మధ్యధరా సముద్రం మళ్లీ నిర్మితమవ్వడానికి వంద సంవత్సరాలు పైగా పట్టింది.

కదిరి పశ్చిమ సమితిలో రాగి పైరుకు రసాయనిక ఎరువులు

కదిరి, జూలై 15: కదిరి పశ్చిమ సమితి స్థాయి రసాయనికఎరువుల సంఘంవారు యిటీవల సమావేశమై, చెరకు, సజ్జ పైర్లకు కేటాయించిన ఎరువుల నుండి కొంత భాగం రాగిపైరుకు గాను సంతరి చేసేందుకు నిర్ణయించారు.

ఎరువుల కార్డుల పంపిణీ జరిగేవరకు, యిచ్చే నరకటిమాదిరిగానే ఎక్కువ దిగుబడిసంటలు పండించేవారికి, అవసరమున్న రైతులకు ఎరువులు యిచ్చేందుకు సమావేశం తీర్మానించింది.

ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. వెంకటరెడ్డి. కన్వీనరు బి. డి. వో. శ్రీ వి. కృష్ణయ్య. సభ్యులు శ్రీయుతులు ఆర్. నరసింహారావు, పి. ప్రభాకరరెడ్డి, ఎ. వీరప్ప, ఆర్. శంకరయ్య, హరిజన రామయ్య.

మధ్యప్రదేశ్‌లో పలువురు పాతమంత్రులశాఖల మార్పు

భోపాల్, జులై 16 : మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. శేఠీ తమ మంత్రిమండలి సభ్యుల శాఖలలో కీలకమైన మార్పులు చేశారు.

మంత్రివర్గ పునర్నిర్మాణంలో మొదటి దశను గత శనివారంనాడు పూర్తిచేసిన ముఖ్యమంత్రి పలుగురు కొత్త మంత్రులకూ శాఖలు కేటాయించారు. ఈ కేటాయింపులలో నలుగురు సీనియర్ మంత్రుల శాఖలు మార్చబడ్డాయి.

వివాదాలకు తావుగా పరిణమించిన అటవీశాఖ యిప్పుడు ప్రజాపనుల శాఖ మంత్రిగావున్న శ్రీ ఎం. పి. దూబేకు అప్పగించబడింది. ఆహారశాఖను రెవెన్యూ మంత్రి శ్రీ కె. ఎల్. శుక్లాకు అప్పగించి ఆహారశాఖమంత్రిగా వున్న శ్రీ వసంతరావు ఉయ్‌కేకు నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖలు అప్పగించారు.

కార్మికమంత్రి శ్రీ బి. సాహు దాస్ మహాంత్‌ను వాణిజ్య పారిశ్రామిక శాఖలకు మార్చారు. ఇంతకుముందు పరిశ్రమలశాఖ మంత్రిగా వున్న పరమానంద్ భాయ్‌పటేల్ మొన్నటి పునర్నిర్మాణ సందర్భంగా పదవి నోయబడ్డారు.

ఆర్థికమంత్రి శ్రీ ముష్‌రాన్ ఆర్థిక మంత్రిగానే వున్నా బిర్లా వెదురు అడవుల రాయల్టీ గొడవల సందర్భంగా శ్రీ తివారీ నుండి ఆయనకు బదిలీ చేయబడిన అటవీ శాఖ యిప్పుడు శ్రీ దూబేకు యివ్వటం జరిగింది.

మంత్రివర్గ పునర్నిర్మాణంలో శ్రీ తివారీ పదలివేయబడ్డారు. శ్రీ తివారీ అధ్యక్షుడుగల ప్రణాళికాశాఖ యిప్పుడు న్యాయమంత్రి శ్రీ కె. పి. సింగ్‌కు అప్పగించబడింది.

సహాయ మంత్రిగా కొత్తగా నియమించబడిన శ్రీ సుర్జి కృష్ణయ్యకు కొండ తెగల సంక్షేమశాఖ అప్పగించబడింది. ఆయన యింకా ప్రమాణస్వీకారం చేయలేదు.

వెంకటగిరి తాలూకాలో ఏక్‌సాల్ కౌలు భూముల సాగు సమస్య

వెంకటగిరి, జూలై 15: ఈ తాలుకాలో అటవీ భూములుగా నమోదు చేయబడిన సాగు లాయకీ భూములను, భూమిలేని హరిజన గిరిజనులకు, యితర పేదలకు ఏక్‌సాల్ కౌలుకు రెవెన్యూ అధికారులు మంజూరు చేసివున్నారు.

కౌలుదారులు భూముల సాగుచేయడానికి పూనుకునేసరికి, అటవీశాఖాధికారులు కల్పించుకొని ఆభూములు తమ శాఖకు చెందినవని, గనుక వాటిని సాగుచెయరాదని ఆటంకపరచుచున్నారు. ఈ సమస్యతో కౌలుదారులు చాలా యిబ్బందులకు గురి అవుతున్నారు.

సాగు లాయకీ అటవీ భూములను "అడవి" నుండి తొలగించి అనాదీనం భూములుగా మార్చించి, అతరువాతనే కౌలుకు మంజూరు చేసేట్లు చూడాలని ప్రభుత్వాన్ని పేదలు కోరుతున్నారు. (స్వ. వి.)

నెల్లూరు రోటరీక్లబ్‌ల నూతన కార్యవర్గాలు

నెల్లూరు, జూలై 15 స్థానిక రోటరీ ఇన్నర్ హీల్‌క్లబ్ నూతన కార్యవర్గానికి అధ్యక్షురాలుగా శ్రీమతి రేబాల దమయంతీదేవి, కార్యదర్శిగా శ్రీమతి నిర్మల రుక్మాంగదత్, కోశాధికారిగా శ్రీమతి గీతాబలాల్ ఎన్నికైనారు.

నెల్లూరు అగ్నిబాధితులకుగాను, క్లబ్ తరపున రు. 116 లు కలెక్టరుకు అందజేయడమైనది.

స్థానిక రోటరీక్లబ్ నూతన కార్యవర్గానికి క్రిందివారు ఎన్నికయ్యారు: అధ్యక్షుడు డా. బొమ్మ జిత్రేంద్ర. ఉపాధ్యక్షులు శ్రీ రేబాల సుబ్బరామిరెడ్డి, ఎ. ఎల్. ఆర్. శేఖర్, కార్యదర్శి శ్రీ పి. ఎలుగుడు కృష్ణయ్య డైరెక్టరు శ్రీయుతులు కె. వి. సుబ్బారెడ్డి పి. రామలింగారెడ్డి, హరిదాసు ప్రభుతదితరులు. (స్వ. వి.)

ఆదా చేసుకోండి

ప్రతిసారీ రు. 2 కి పైగా...!

టాటాస్ తేజ్ తో

ఏ ఇతర అధిక ధర కల్గిన డిటర్జెంట్ పౌడర్ వలె చక్కగా ఉతుక్కోండి.

మొదట, మీరు పెట్టే ఖర్చు చాలా తక్కువ (ప్రతి 1000 గ్రా. మీద రు. 2/- కి పైగా ఆదా చేస్తారు). ఎందు చేతనంటే టాటాస్ తేజ్ అమితశక్తిగలది. అందులో అనవసరమైన నింపటానికి వాడిన పదార్థాలు ఏమీ లేవు; మళ్ళ పెట్టే, ఖరీదైన ప్యాకేజింగ్ కూడా లేదు.

తరువాత, కొద్దిగా వాడితే చాలు, ఎందుచేతనంటే టాటాస్ తేజ్ అమితశక్తిగలది మరియు ఖరుచైనది. ఒక అర బకెట్ నీళ్ళలో—చేతనం ఒక్క టేబుల్ స్పూన్ తేజ్ వేస్తే చాలు. ఎన్నో బట్టలు తెల్లగా, కాంతివంతంగా ఉతుక్కోవచ్చును. ఇప్పుడే టాటాస్ తేజ్ వాడటం ప్రారంభించండి. ప్రతిసారీ డబ్బు ఆదా చేసుకోండి.

తిరిగి ఉపయోగించుకోవటానికి వీలైన కార్డులో కూడాలభిస్తోంది.

టాటాస్ తేజ్

అత్యంతఖరీదు లైనే అమితశక్తి గల వాషింగ్ పౌడర్

పాక్ వైఖరి గర్హ్యనీయం - స్వరణ్ సింగ్

లూధియానా, జూలై 16: భారత-పాకిస్తాన్ సంబంధాలు మామూలస్థితికి రాకుండా చేయటంలో, శాంతియుత ప్రయోజనాలకోసం జరుపబడిన భారత అణుశక్తి పరీక్షను పాకిస్తాన్ సాకుగా ఉపయోగిస్తున్నదంటే అందుకు ఒకవిధమైన "అంతర్జాతీయమైన కుట్ర" వున్నట్లు కనిపిస్తుందని విదేశీ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ స్థానిక లయన్స్ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

ప్రస్తుత పాకిస్తాన్ వైఖరిని అసమంజసమైనదిగాను, అణాలోచితమైనదిగాను ఆయన అభివర్ణించారు. పాకిస్తాన్ ప్రధానమంత్రి శ్రీ భుట్టో, భారత్‌అణ్వస్త్ర పరీక్షకు, షేక్ ముజిబుర్లాతో చర్చలకు, బెలూచిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌లలో సంఘటనలకు ఒకదానికి ఒకదానికి లంకిడిపెడుతున్నారని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

పాకిస్తాన్ యొక్క ఈ నడవడి గర్హనీయమన్నారు.

ఇటీవల కౌలాలంపూర్‌లో జరిగిన అలీనోద్యమ రాజ్యాధినేతల సమావేశంలో భారత అణుశక్తి పరీక్షకు వ్యతిరేకంగా ప్రసంగాభిప్రాయాన్ని కూడగట్టుకొని రావటంలో విఫలమైన తరువాత శ్రీ భుట్టోకు మనస్థైర్యం పోయినట్లు కనిపిస్తుందని విదేశీ వ్యవహారాల మంత్రి చెప్పారు. ఆహారకు తనదేశం యొక్క మిత్రదేశాలకు గూడా శ్రీ భుట్టో నచ్చజెప్పలేక పోయారన్నారు.

ఉద్రిక్తత, సంఘర్షణలు సద్దుమణిగి ప్రపంచం శాంతంగా వున్న యీ సమయంలో పాకిస్తాన్ యింకో పంథా ఏది తొక్కినా ఆత్మహత్యాసదృశమేనని శ్రీ సింగ్ తెలియజేశారు. సంఘర్షణ పంథా ఎన్నడూ ఏదేశానికి తోడ్పడి వుండలేదని ఆయన చెప్పారు.

దొంగవ్యాపారాన్ని అరికడుతున్నామనే సాకుతో భారత—పాకిస్తాన్ సరిహద్దుల్లో భారీఎత్తున జరుగుతున్న సైనిక సంచలనాన్ని పాకిస్తాన్ సమర్థించజూస్తున్నందుకు శ్రీ స్వరణ్‌సింగ్ విచారం ప్రకటించారు.

"పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవటం భారత విధానం కాదు. అయితే బెలూచిస్తాన్‌లోను, సరిహద్దురాష్ట్రంలోను మెజారిటీ సాధించటానికి శ్రీ భుట్టో ఎట్లా కుతంత్రాలు నన్నింధీ, రాజ్యాంగ రీత్యా ఎన్నుకొనబడిన సభ్యత్వాలను ఒక ముఖ్య మంత్రిని ఎట్లా తొలగించేసింధీ భారతదేశానికి తెలియనిది కాదు.

పాకిస్తాన్‌లో నిర్విరామంగా సాగుతున్న అంతరంగిక కల్లోలం మూలంగా శ్రీ భుట్టో కలవరపాటు చెందివుంటారు. బెలూచిస్తాన్‌లో ప్రజావాణిని అణచివేయటానికి శ్రీ భుట్టో జనహత్యలు ప్రారంభించినట్లు అధికారపూర్వకమైన వార్తలు అందుతున్నాయి.

ఈ పరిస్థితుల్లో, శ్రీ భుట్టో ఒక పూటలో దిగబడి భారతదేశాన్ని దూషణకు దిగినట్లు కనిపిస్తుంది" అని శ్రీ స్వరణ్‌సింగ్ తెలియజేశారు.

భారతదేశం తన యిరుగుపొరుగు దేశాలన్నిటితోను శాంతంగా జీవించగోరుతున్నదని పాకిస్తాన్ ప్రజలకు ఆయన పోయినయిచ్చారు.

అవిశ్వాసతీర్మానంతో జయంపు సర్పంచ్ తొలగింపు

వెంకటగిరి, జూలై 15: జయంపుగ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి గూడూరు రామమ్మపై తేబడిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఫలితంగా ఆమె సర్పంచ్ పదవి నుండి తొలగింప బడ్డారు.

పంచాయతీ సమావేశానికి హాజరైన ఏడుగురు సభ్యులలో ఆరుగురు తీర్మానానికి అనుకూలంగా వోటు చేశారు. గూడూరు సబ్ కలెక్టరు శ్రీ బి. దానం సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఈ సమావేశం సందర్భంగా 12వ తేదీన ఆ గ్రామంలో గట్టి పోలీసు బందోబస్తు జరిగింది. తహసీలారు 144వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలను జారీ చేశారు.

సభ్యుల గైర్‌హాజర్

దేవులపల్లి, చావల పల్లి గ్రామ సర్పంచ్‌లపై అవిశ్వాస తీర్మానాలను గురించి చర్చించేందుకు యీనెల 10, 11 తేదీలలో ఆ పంచాయతీల సమావేశాలను కూడా గూడూరు సబ్—కలెక్టరు ఏర్పాటు చేశారు. కానీ సభ్యులెవ్వరూ ఆ సమావేశాలకు హాజరు కానందున సర్పంచ్‌లపై వచ్చిన అవిశ్వాస తీర్మానాలను సబ్—కలెక్టరు తోసివుచ్చారు. (స్వ. వి.)

తణుకునాడులో సర్వోత్తమ ధర 2 పైసలు పెరుగు

[illegible] జూలై 15 నుండి తణుకునాడులో సర్వోత్తమ ధర 2 పైసలు పెరగనున్నది.

ఇటీవల అమలులోకి వచ్చిన తణుకునాడు అమ్మకం పన్ను నియమం కారణంగా మార్కెట్ వ్యాపారులు అనాలంగా వెళ్లిపోవడంతో పన్ను వసూళ్ళు యీ పెరుగుదలను భారత ప్రభుత్వం ఆమోదించినట్లు [illegible] వెల్లడించారు. వ్యాపారులు పంపుడం ఒకప్రకటనలో తెలిపారు.

విజయవాడలో అక్రమ రవాణా బియ్యం పట్టివేత

విజయవాడ, జూలై 15: విజయవాడ నుండి మధ్యప్రదేశ్‌లోని అమరావతికి అక్రమంగా రెండు లారీలలో రవాణా అవుతున్న 20 వేల రూపాయల విలువగల 100 బస్తాల నష్టజియ్యాన్ని నిన్న విజయవాడ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. రామమూర్తి, పబ్లిక్‌ఇన్‌స్పెక్టరు శ్రీ పి. శ్రీనివాసరావు పట్టుకున్నారు.

భవానీపురం చెక్‌పోస్టులు అవతల ఎ. పి. యి. 3587, ఎ. పి. టి. 2929 నెంబర్లుగల లారీలను ఏరు అపి ఒక్కొక్క లారీలోనూ మీద పళ్ళ ఆడుగునగల 50 బస్తాల బియ్యాన్నిపట్టుకున్నారు. లారీలలో మామిడి పళ్ళ తీసుకు వెడుతున్నట్లు లారీట్రాన్సిట్లలో అక్రమ రవాణాదారులు పేర్కొన్నారు. రెండు లారీల డ్రైవర్‌లను, క్లీనర్‌లను అరెస్టు చేశారు.

విజయవాడలో ఎరువులు పట్టివేత

విజయవాడ, జూలై 15 : విజయవాడ నుంచి రసాయనిక ఎరువులు పర్మిట్లు లేకుండా చాటుగా ఇతర చోట్ల ఎగుమతి అవుతున్నట్లే సమాచారం ఆధారం మీద ఆదివారం ప్రత్యేక పోలీసు బృందం ఎరువుల పట్టివేత చేపట్టింది. ఇందులో పాల్గొన్న పోలీసు అధికారులు వివరాలు యిలా వున్నాయి. డి. సి. పి. శ్రీ రామచంద్రుడు (ఇ. కె. పి. పి. విజయవాడ) ఆధ్వర్యాన శ్రీ కె. రామమూర్తి (పోలీసు ఇన్‌స్పెక్టరు, పట్టణ సర్కిల్) శ్రీ పి. శ్రీనివాసరావు (పోలీసు ఎస్. ఐ. 1వ టౌన్) గార్లు కొత్తపేట రోడ్ సమీపంలో ఒక సందులోని గిడ్డంగి నుంచి ఎ. పి. టి. 5289 నెంబరు లారీలోకి యూరియా వగైరా ఎరువుల సంచులు ఎక్కిస్తూవుండగా పట్టుకున్నారు.

ఈ లారీలోకి 59 ఎరువుల బస్తాలు ఎక్కించారు. గిడ్డంగిలో 65 బస్తాల పొటాష్ ఒక బస్తా సల్ఫర్ వుంది. ఈ ఎరువుల విలువ సుమారు రు. 10,500 లు. ఈ సరుకును లారీని పోలీసులు స్వాధీనపరచుకున్నారు. లారీ డ్రయివరు శ్రీ పి. రంగారెడ్డి వరసింహమూర్తి, సరుకు యజమాని శ్రీ వల్లూరి బాలకృష్ణమూర్తిని, శ్రీ మోటువల్లి రామకృష్ణ, శ్రీ పోతిన దుర్గారావులను ఈ సందర్భంలో అరెస్టు చేసినట్లు పశ్చిమ సర్కిల్ పోలీసు అధికారులు ప్రకటించారు.

రాష్ట్రస్థాయిలో కొత్త పార్టీ: కాకినాడసభ నిర్ణయం

కాకినాడ, జూలై 15: పోలిటికల్ పార్టీ కాకినాడు శ్రీ రాజాజానార్దనరావు అధ్యక్షతన పట్టణ కార్మిక సంఘాల వారి బహిరంగసభ నిన్న శుక్రవారం టవున్‌హాలులో జరిగింది. అవినీతిని, నిరుద్యోగాన్ని నిర్మూలించడానికి, ధరల పెరుగుదలను దమననీతికి ఉపయోగపడే చానూనాలను నిరోధించడానికి రాష్ట్రస్థాయిలో ప్రజాస్వామ్య సంఘటన (పీపుల్స్) (పంట్) పేరిట నిర్మాణం చేయాలని సభవారు తీర్మానించారు.

నెల్లిపర్తి కాల్బుల నియమాలపై కార్మిక మంత్రి శ్రీ లక్ష్మణదాసు రాజీనామా చేయాలని, ఆ నియమాలపై గురించి వ్యాయ దర్యాప్తు జరిపించాలని సభవారు కోరారు.

[illegible]

పాకిస్తాన్ యూనియన్

[illegible] జూలై 16 [illegible] ఆర్. జి. [illegible] యూనియన్ రాష్ట్రపతి [illegible] పదవికు ఇష్టయ్య పలికుటకు స్వాగతం చెప్పారు.

శ్రీ పేర్ని కృష్ణమూర్తి, శ్రీ మున్నగారి బ్రహ్మానందం, శ్రీ మంతెన వెంకటరాజారావు, శ్రీ వి. వీరాస్వామి తతితరులు యూనియన్ పట్టిష్టతను గూర్చి, భావి కార్యక్రమమును గూర్చి మాట్లాడారు.

నేషనల్ వర్కర్స్ యూనియన్, మజ్దూర్ యూనియన్‌ల విలీనమునకు ఆమోదిస్తూ, భావి కార్యక్రమము రూపొందించుటకు శ్రీ కటారు సత్యనారాయణరావు, శ్రీ పేర్ని కృష్ణమూర్తిలకు అధికారమిస్తూ, ప్రస్తుతము అధ్యక్షులుగా ఉన్న శ్రీ గాదె వీరాంజనేయ శర్మను అధ్యక్ష పదవి నుండి తొలగిస్తూ, శ్రీ కటారు సత్యనారాయణరావు వి. ఎస్. పి. మ రాష్ట్రాధ్యక్షులుగా ఎన్నుకుంటూ, శ్రీ పేర్ని కృష్ణమూర్తి [illegible] రాజీనామాను ఉపసంహరించుకోవటానికు హర్షిస్తూ తీర్మానించారు.

శ్రీ పి. సీతారామరావు వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

కాశ్మీర్‌పై చర్చల్లో కీలకమైన ఘట్టం

న్యూఢిల్లీ, జూలై 16 : కాశ్మీరు భవిష్యత్తు పరించి సాగుతున్న చర్చలు ముఖ్య మలుపు, కీలకమయిన ఘట్టంలో పడినవని ప్లెబిసైట్ ఫ్రంట్ అధ్యక్షులు మీర్జా అఫ్జల్ బేగ్ నిన్న తెలియజేశారు. ప్లెబిసైట్‌కు తగిన ప్రత్యామ్నాయం పట్ల సుముఖత లేదని వ్యక్తం చేశారు.

రైతుల కోర్కెలు తీర్చకపోతే 75 జనవరినుంచి సత్యాగ్రహం

వెలూరు (తమిళనాడు), జూలై 16: ప్రభుత్వం రైతాంగంయొక్క న్యాయమైన కోర్కెలను తీర్చాలని, లేనిపక్షంలో వచ్చే జనవరి 1 నుండి శాంతియుతమైన సత్యాగ్రహాన్ని జరపడం తప్ప మరో మార్గం లేదని భారత రైతుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ భాను ప్రతాప్‌సింగ్ సమాఖ్య జాతీయ కార్యవర్గం చేసుకున్న నిర్ణయాలను గురించి పత్రికాప్రతినిధులకు తెలియజేస్తూ చెప్పారు.

దేశ వ్యవసాయిక పురోభివృద్ధికి సంబంధించిన విషయాలలో రైతుల మాటకు విలువ వుండాలని కార్యవర్గం కోరింది. వ్యవసాయాలు కక్కడ రెండురోజుల పాటు జరిగాయి. వ్యవసాయాభివృద్ధికి ప్రధాన బాధ్యత తానే బాధ్యత వహిస్తున్నందున కార్యవర్గం పై నిర్ణయాన్ని ప్రకటించింది. కాని ప్రధాన ఒక్క ప్రభుత్వ యంత్రాంగాన్ని మాత్రం కట్టుదిట్టం చేస్తున్నదని, అది సరుకు సరఫరాకి సాయపడదని, రైతులు మాత్రమే సరుకులను సప్లయ్ చేయగలరు, వ్యవసాయ విషయాలన్నిటిలో రైతులను స్వతంత్రంగా కోరుతూ కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

గ్రామాలలో తమ స్వంత వ్యవసాయ విధానాలు రూపొందించడానికి ఎక్కువ స్వేచ్ఛ స్వాతంత్ర్యం వుండాలని సమాఖ్య కోరుతున్నదని కార్యవర్గం మరో తీర్మానంలో తెలిపింది.

గ్రామాలలో పెట్టుబడిలో విభిన్నతాన్ని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేటాయించాలని, సామాజిక సౌకర్యాలు, అత్యవసర వసులు వసూళ్ళు విషయంలో గ్రామీణ జనాభాకు పట్టణ జనాభాలో సమానంగా చూడాలని కార్యవర్గం కోరింది.

రైతుల సమాఖ్య కోరుతున్న ఇతర కోర్కెలలో వ్యవసాయ పెట్టుబడులు, తదితర వస్తువుల ధరలకు అనుగుణమైన సేకరణ ధరలు ఇవ్వడం, వ్యవసాయ పెట్టుబడుల ధరలు తగ్గించడం, ఎరువుల వుత్పత్తి, ఆహార ధాన్యాల సేకరణ, పంపిణీలకు ఏర్పాటు చేయబడిన బోర్డులు, సంఘాలలో రైతుల సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వడం మున్నగునవి వున్నాయి.

భూమితగాదా: హరిజనులపై అగ్రవర్ణుల అత్యాచారం

అహ్మద్‌నగర్ (మహారాష్ట్ర), జులై 16: అహ్మద్‌నగర్ జిల్లా నెవాసేతాలూకా తార్వాడి గ్రామానికి చెందిన సుమారు 20 నవ బౌద్ధ కుటుంబాలలోని 125 మంది హరిజనులకు అగ్రవర్ణ హిందువులు మొన్న శనివారంనాడు రెండుసార్లు చావుదెబ్బలు కొట్టారని యిక్కడి పోలీసు అధికారులు అందించిన వార్తలనుబట్టి తెలియ వస్తున్నది.

ఈ సంఘటనలో నలుగురు హరిజనులు గాయపడగా వారిని కుటాసేలోని జిల్లా పరిషత్ ఆస్పత్రిలో చేర్చారు.

అగ్రవర్ణుల ఈ దాడినుంచి తప్పించుకొన్న కొందరు హరిజనులు ఫిర్యాదులు చేసినమీదట పోలీసులు ఆ గ్రామానికి వెళ్లి పరిస్థితిని జరుపుతున్నారు.

భూములు పరస్పరమిచ్చి శాసనంగీలక ప్రయత్నం సాధించేసుకున్న నిమిత్తభూమిని స్వాధీనం ప్రతిపాదికనై [illegible] హరిజనులు దరఖాస్తు చేసినప్పటినుంచి అగ్రవర్ణులు హరిజనుల సంబంధాలు చెడిపోయాయి.

హరిజనులు దరఖాస్తు చేయటంవల్ల తమకుయీ భూములు దక్కవేమో నన్న భయం అగ్రవర్ణులలో ఏర్పడ్డది.

మొదటో [illegible] గ్రామం [illegible] యీ హరిజనులు [illegible] బడిన శిక్షాజేడము [illegible] భూములు మునిగిపోయినమీదట తార్వాడి గ్రామంలో పునరావాసం కల్పించబడింది.

[illegible] మూర్యనారాయణ కన్వీనరుగాను, 13 మంది సభ్యులుగాను ఒక సంఘం ఏర్పాటయింది. (స్వ. వి.)

రాజమండ్రిలో అధిక ధరల సరిక్రట్టేందుకు అఖిలపక్ష సంఘం

రాజమండ్రి, జూలై 15 : అహారసమస్యల అధికధర గురించి చర్చించడానికి వివిధ పార్టీ ప్రతినిధులతో కార్యవరణ సంఘం ఏర్పడ్డారు. మొన్న ఎర్రం హోలులో జరిగిన [illegible] సమావేశానికి శ్రీ [illegible] లింగరాజు [illegible] శ్రీ ఎల్లూరి సూర్యరావు [illegible] బియ్యం సరా 1.40 పైసలకు అధికంగా [illegible] ప్రతిపాదించారు. [illegible] జరిగేలా చూడాలని కోరారు. శ్రీ [illegible] గంగరాజు [illegible] సూర్యనారాయణ, [illegible] దోష్ణ [illegible] చేయాలని [illegible] చారు. శ్రీయుతులు మరిన సాపాటీరావు, మూర్తిపూడి సూర్యనారాయణ, నాగా అప్పారావు, వి. బి. నాగేశ్వరరావు, తాడిమళ్ల తాతారావు, నాదిరెడ్డి హనుమంతరావు ప్రసంగించారు. అక్రమ విక్రయాలు జరగటము లాగుచే [illegible] కొందరు [illegible] సూర్యనారాయణ కన్వీనరుగాను, ఒక సంఘం (స్వ. వి.)

మైసిండియా పత్రిక ప్రచురణ నిలిపివేత

బెంగుళూరు, జూలై 15 : బెంగుళూరు నుంచి 35 సం.లుగా ప్రచురింపబడుతున్న ఆంగ్లపత్రిక మైసిండియా ఆంగ్లపత్రిక ప్రచురణను నవంబరు కొనసాగించవలసి నేటినుంచి కొంత కాలం నిలిపివేస్తున్నట్లు ప్రకటన జరిగింది.

న్యూయార్క్ మార్కెట్

న్యూయార్క్, జూలై 15 : నిత్య అప్పర్ సాండా ధరలు

ప్రారంభ ధర	53.35
ముగింపు ధర	52.15

యూనిట్ ట్రస్టు

[illegible] జూలై 15

యూనిట్ ట్రస్టు ఆఫ్ ఇండియా [illegible] అమ్మకం ధరలు ఇలా వుండాలని: రు. 10—30.

రాష్ట్రస్థాయిలో కొత్త పార్టీ: కాకినాడసభ నిర్ణయం

కాకినాడ, జూలై 15: పోలిటికల్ పార్టీ కాకినాడు శ్రీ రాజాజానార్దనరావు అధ్యక్షతన పట్టణ కార్మిక సంఘాల వారి బహిరంగసభ నిన్న శుక్రవారం టవున్‌హాలులో జరిగింది. అవినీతిని, నిరుద్యోగాన్ని నిర్మూలించడానికి, ధరల పెరుగుదలను దమననీతికి ఉపయోగపడే చానూనాలను నిరోధించడానికి రాష్ట్రస్థాయిలో ప్రజాస్వామ్య సంఘటన (పీపుల్స్) (పంట్) పేరిట నిర్మాణం చేయాలని సభవారు తీర్మానించారు.

నెల్లిపర్తి కాల్బుల నియమాలపై కార్మిక మంత్రి శ్రీ లక్ష్మణదాసు రాజీనామా చేయాలని, ఆ నియమాలపై గురించి వ్యాయ దర్యాప్తు జరిపించాలని సభవారు కోరారు.

[illegible]

మీకు నమ్మకంగా తెలుసా?



మీరు కొంటున్నది జెనిత్ పైప్ మాత్రమే గాని చౌకగా లభించే దాని అనుకరణ కాదని మీరు నిర్ధారణగా తెలుసుకునేందుకు పైప్ పై జెనిత్ మార్క్ కోసం చూడండి

అలా చూడడం వలన మీకే లాభం. అసలైన జెనిత్ పైప్‌లను మీరు కొంటున్నారంటే అంతర్జాతీయ ప్రమాణాలననుసరించి తయారు కాబడి, 45 విదేశాలకు ఎగుమతి చేయబడే స్టీల్ పైప్‌లను మీరు కొంటున్నారన్నమాట. అవి మామూలు పరిస్థితులలో చిరకాలం మన్నేవి, దృఢమైనవి, సమర్థత గలవి, అక్కడక్కడ లోపాలు లేకుండా సరిసమానమైన మందము గలవి. వ్యవసాయ, పారిశ్రామిక మరియు నిర్మాణ వ్యవస్థలలోని అవసరాలన్నింటికీ ఏకగ్రీవంగా ఎన్నిక చేయబడేది—జెనిత్.

జెనిత్ స్టీల్ పైప్స్ లిమిటెడ్
195, చర్చ్‌గేట్ రిక్లమేషన్,
బొంబాయి-400 020.
ఫోన్: 294445 గ్రామ్స్: ZENPIPES
టెలెక్స్: 011-2458

everest/867/ZSP-II

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras — 600001. Editor: S. Radhakrishna.